ong-9_ong-9.qxd 3/24/2026 10:55 PM Page 1



# ఎం.వి.ఆర్ చేరికతో జిల్లా బిజెపి శ్రేణుల్లో సర్వత్రా నూతనోత్సాహం

*- అటు పార్టీ అగ్రనేతలతో ఇటు పార్టీ శ్రేణులతో మమేకం..*

*- సంఘీభావం ప్రకటించే యువతి,యువకులతో ఎంవిఆర్ బిజీబిజీ*



**అనకాపల్లి మార్చి 24 :(ప్రభాతవార్త)**

ప్రముఖ పారిశ్రామికవేత్త, సంఘ సేవకులు అనకాపల్లికి చెందిన ముత్యాలు వెంకటేశ్వరరావు (ఎం వి ఆర్) భారతీయ జనతా పార్టీ తీర్థం పుచ్చు కోవడంతో ఆయన అభిమానుల్లో సర్వత్రా ఆనందం వ్యక్తం అవుతోంది. మరోవైపు బిజెపి శ్రేణుల్లో కూడా నూతనోత్సాహం వ్యక్తం అవుతుంది. పార్టీలో చేరింది తడువుగా పార్టీ ముఖ్యనేతలతో ను అటు పార్టీశ్రేణు ల తో మమేక మవుతో తనదైన పందాలో దూసుకు పోతున్నారు. అనకాపల్లి పార్లమెంటు సభ్యులు సి ఎం రమేష్, కేంద్రమంత్రి భూపతి రఘువర్మరాజు,జిల్లా ఇన్ చార్జి మంత్రి కొల్లు రవీంద్ర తదితర ప్రముఖ లను ఎం వి ఆర్ కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు. అనకాపల్లి జిల్లాలో బిజెపి గ్రామస్తాయిలో బలో ప్రాంతం చేయాల్సి న ఆవశ్యకతను తెలుసు కున్నానవి ఎంవిఆర్ తెలిపారు. ఎంవిఆర్ సేవా ట్రస్ట్ పేరిట ముత్యాల వెంకటేశ్వరరావు గత చాలా కాలంగా విశాఖ ఉమ్మడి జిల్లాల పరిధిలో ప్రధానంగా అనకాపల్లి జిల్లాలో వివిధ సామాజిక కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తూ తనకంటూ ఒక ప్రత్యేకతను చాటుకున్నారు. దీంతో గత అసెంబ్లీ ఎన్నికలు ముందే వివిధ రాజకీయ పార్టీల నుండి ఆయనకు ఆహ్వానం అందింది. కూటమి ప్రభుత్వం అధికారంలో రావడంతో మరల సంఘ సేవకులు ఎంవీఆర్ కు వివిధ రాజకీయ పార్టీల నుండి ఒత్తిడి పెరిగింది. వివిధ ఆలయాల పునర్నిర్మాణం, తన సొంత ఖర్చుతో మహిళలకు ప్రత్యేక బస్సుల్లో తీర్థయాత్రలకు పంపడం, వికలాంగులకు, పేద విద్యార్థు లకు ఆర్థిక తోడ్పాటు అందించడం వంటి సేవా కార్యక్రమా లను మరింత వేగవంతం చేశారు. ఎం వి ఆర్ రాజకీయ రంగ ప్రవేశం సత్వరమే చేయాలంటూ ఆయన అభిమానులు జిల్లా వ్యాప్తంగా పెద్ద సంఖ్యలో గోడపత్రికలు వేశారు. అభిమానులు ఒత్తిడి మేరకు, భారతీయ జనతా పార్టీ నేతల ఆహ్వానం మేరకు ఎట్టకేలకు ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఎంవి మాధవ్ సమక్షంలో పెద్దసంఖ్యలో అభిమానులు కార్యకర్తలతో పాటుగా వెళ్లి పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ చాలా కాలంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఎం వి ఆర్ పార్టీ సిద్ధాంతాల పట్ల ఆకర్షితులై బిజెపిలో చేరడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. పార్టీ కండువా వేసి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలో ఎంవిఆర్ రాజకీయ రంగ ప్రవేశం అనే పోస్టర్లు అనకాపల్లి జిల్లా వ్యాప్తంగా వెలిసి అటు ప్రజలకు ఇటు రాజకీయ పార్టీలకు సరికొత్త సంకేతాన్ని ముత్యాల వెంకటేశ్వర అందించారని కొనియాడారు. అభిమానులు ప్రజల మనోభావాల కు అనుగుణంగా పార్టీ తీర్థం పుచ్చుకోవడం పట్ల హర్షం ప్రకటించారు. ఎంవిఆర్ రాకతో అనకాపల్లి జిల్లాలో భారతీయ జనతా పార్టీ గ్రామస్థాయిలో మరింత బలోపేతం కాగలదని ఆశాభావం వ్యక్తం చేశారు. బిజెపి అనకాపల్లి జిల్లా అధ్యక్షులు ద్వారపురెడ్డి పరమేశ్వరరావు, ఆ పార్టీ జిల్లా మాజీ అధ్యక్షులు సీనియర్ నేత పొనగంటి అప్పారావు తదితరు ప్రముఖుల సైతం సంఘ సేవకులు వెంకటేశ్వరరావు బిజెపిలో చేరడం పట్ల హర్షం ప్రకటించారు. సామాన్య కార్యకర్త లా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు మాధవ నాయకత్వంలో అనకాపల్లి జిల్లా పార్టీ అధ్యక్షులు పరమేశ్వరరావు ఇతర ముఖ్య నేతల సలహాలతో పార్టీ బలోహా కృషి చేస్తానని ఎం వి ఆర్ ఈ సందర్భంగా ప్రకటించారు.సంఘీభావం ప్రకటించడానికి తరలివచ్చిన యువ కులు, మహిళలలతో స్థానిక ఎంవిఆర్ కార్యాలయం కిక్కిరిసిపో తోంది. ఎంవిఆర్ రాకతో అనకాపల్లి జిల్లాలో పార్టీ శ్రేణులలో సర్వత్రా ఆనందం వ్యక్తం అవుతుంది. ఆబిమానుల తాకిడితో ఎంవి ఆర్క్యాంపు కార్యాలయం పెద్దపండగవాతావరణాన్ని తలపించింది.

## సీజ్ వాహనాలకు విముక్తి

- 413 వాహనాలు యజమానుల చెంతకు
- విశాఖలో 5వ వెహికల్ రిటర్న్ మేళా
- ఇప్పటివరకు 1,582 మందికి లబ్ధి



**(విశాఖ క్రైమ్, ప్రభాతవార్త)**

విశాఖ నగర పోలీస్ కమిషనరేట్ పరిధిలో వివిధ కేసులు, ప్రమాదాలు, న్యాయపరమైన ప్రక్రియల్లో పోలీసుల స్వాధీనంలో నిలిచిపోయిన వాహనాలను సంబంధిత యజమానులకు తిరిగి అందించే 5వ వెహికల్ రిటర్న్ మేళా మంగళ వారం విశాఖ పోలీస్ గ్రౌండ్స్ లో నిర్వహించారు. పోలీస్ కమిషనర్ శంఖబ్రత భాగ్చి చేతుల మీదుగా 413 వాహనాలు యజమానులకు అప్పగించారు.కోర్టుల ద్వారా వాహనాలు విడుదల చేసుకునే ప్రక్రియలో యజమానులు ఎదుర్కొంటున్న ఇబ్బందుల వల్ల అనేక వాహనాలు సంవత్సరాల పాటు పోలీస్ స్టేషన్లలోనే నిలిచిపోతున్నాయి. దీని వల్ల అవి పాడైపోయి విలువ కోల్పోతున్న నేపథ్యంలో ప్రజలకు ఎటువంటి అదనపు వ్యయం లేకుండా ఒకే వేదికపై వాహనాలు అందించేలా ఈ ప్రత్యేక మేళాను చేపట్టారు. భారత గృహ మంత్రిత్వ శాఖ సూచించిన విధానాల ప్రకారం ఆర్టీవో రికార్డులు, థర్డ్ ఐ అప్లికేషన్, పోలీస్ స్టేషన్ వివరాల ఆధారంగా ప్రత్యేక బృందాలు యజమానులను గుర్తించి సమాచారం అందించాయి.ఈసారి పంపిణీ చేసిన వాహనాల్లో లా అండ్ ఆర్డర్ విభాగానికి చెంది నవి 45, క్రైమ్ విభాగానికి 58, ట్రాఫిక్ విభాగానికి 310 ఉన్నా యి. మొత్తం 413 వాహనాలు సంబంధిత యజమానులకు అందించడంతో మరోసారి ట్రాఫిక్ విభాగం వాహనాలే అధికంగా నిలిచాయి. ఇప్పటివరకు నిర్వహించిన ఐదు వెహికల్ రిటర్న్ మేళాల ద్వారా మొత్తం 1,582 మంది తమ వాహనాలను తిరిగి పొందారు. ప్రజలకు న్యాయపరమైన సహాయం అందించడమే కాకుండా, వారి ఆస్తి నష్టం తగ్గించే దిశగా ఈ కార్యక్రమం విశాఖ నగర పోలీసుల ప్రజా అనుకూల చర్యగా నిలుస్తోంది.




## 27న శ్రీ సీతారామ కళ్యాణం



**విశాఖపట్నం మార్చి 24 ప్రభాతవార్త**

జాతీయ రహదారి సూర్య నగర్ 2 లో వేంచేసి ఉన్న శ్రీ యోగ సిద్ధాంజనేయ స్వామి వారి ఆలయ సన్నిధానంలో 27వ తేదీ శుక్రవారం ఉదయం 9 గంటల 30 నిమిషాలకు శ్రీరామనవమి సందర్భంగా విశ్వ శ్రేయస్సును అకాంక్షిస్తూ శ్రీ సీతారామ కళ్యాణం ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ చైర్మన్ పెనుమత్స సుబ్బరాజు తెలిపారు . శ్రీ సీతారామ కళ్యాణోత్సవం శ్రీ పాంచరాత్ర ఆగమ సంప్రదాయంలో ఆలయ అర్చకులు నిర్వహిస్తారు ఆలయ ప్రాంగణంలో అదే రోజు సాయంత్రం 5 గంటల 30 నిమిషాలకు ప్రముఖ సాంస్కృతిక సంగీత సంస్థ మెలోడీ క్రియేటర్స్ వారిచే భక్తి సంగీత విభావరి ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు . కావున భక్తమహాశయులు శ్రీ సీతారామ కళ్యాణోత్సవంలో పాల్గొని సీతారాములను దర్శించుకుని తీర్థ ప్రసాదములు స్వీకరించమని ఆలయ చైర్మన్ పెనుమత్స సుబ్బరాజు కోరారు .

## విద్యార్థులకు ఉపకారవేతనాలు అందజేత

**విశాఖపట్నం మార్చి 24 ప్రభాతవార్త**



గోడేవారివీధిలో ఉన్న దేవదాయధర్మదాయ శాఖకు చెందిన మంచుకొండ వెంక రామయ్య సత్రం నుండి జీవీఎంసీ ప్రైమరీ స్కూల్లో చదువు కుంటున్న 5 వ తరగతి విద్యార్థులు 20 మందికి రూ 3,000 చొప్పున రూ 60,000 మరియు 4వ,3 వ తరగతి చదువుతున్న 15 మంది విద్యార్థులకు రూ 2,000 చొప్పున రూ 30,000స్కాలర్ షిప్స్ చెక్కులు ద్వారా మంగళవారం అందజేసినట్లు కార్యనిర్వాహణాధికారి ఎస్. శ్రీనివాసరావు తెలిపారు.శ్రీ బాయన అప్పల నరసయ్య పాత్రుడు ఎండోమెంట్ చారిటీస్ నుండి ఏవీఎన్ కాలేజ్ ఇంటర్ ఫస్ట్, సెకండ్ ఇయర్ మెరిట్ అండ్ పూర్ విద్యార్థులు 12మందికి రూ 10,000 చొప్పున రూ 1,20,000లు స్కాలర్ షిప్స్ చెక్కులు ద్వారా అందజేసినట్లు కార్యనిర్వహణాధికారి ఎస్. శ్రీనివాసరావు తెలిపారు.

## వెటరన్ అథ్లెట్ల జోష్

**పోలీస్ బ్యారక్స్ మైదానంలో జిల్లా స్థాయి పోటీలు.. రాష్ట్రస్థాయికి ఎంపికైన విజేతలు**

**(విశాఖ క్రైమ్ ప్రభాతవార్త)**



విశాఖపట్నంలో 35 నుంచి 45 ఏళ్లు, 45 ఏళ్లు పైబడిన పురుషులు, మహిళల కోసం జిల్లా స్థాయి వెటరన్ అథ్లెటిక్స్ పోటీలు నిర్వహించినట్లు విశాఖపట్నం జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ జిల్లా క్రీడా అభివృద్ధి అధికారి జూన్ గ్యాలియట్ మంగళవారం ప్రకటనలో తెలిపారు.సూర్యాబాగ్లోని పోలీస్ బ్యారక్స్ మైదానంలో జరిగిన ఈ పోటీల్లో 100 మీటర్లు, 400 మీటర్లు, 800 మీటర్లు, 1500 మీటర్లు, లాంగ్ జంప్, హైజంప్, షాట్పుట్, డిస్కస్, జావెలిన్ విభాగాల్లో పోటీలు నిర్వహించినట్టు పేర్కొన్నారు. పోటీల్లో విజేతలుగా నిలిచిన క్రీడాకారులు ఈ నెల 30, 31 తేదీల్లో గుంటూరులో జరిగే రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో పాల్గొనేందుకు ఎంపికైనట్లు వెల్లడించారు. పురుషుల విభాగంలో కె.రాంబాబు, ఎస్.మోహన్, ఎం.జగదీష్, ఎన్.వాసుదేవరావు, చిట్టిబాబు, టి.సుధాకర్, వి.భవాని ప్రసాద్, కె.ప్రసాదరావు తదితరులు తొలి స్థానాలు సాధించగా, మహిళల విభాగంలో బి.విజయలక్ష్మి, కె.పైడిరాజు, పి.శ్రీదేవి, కె.వరలక్ష్మి, కె.రాధామణి, ఎన్.పద్మావతి, జె.పద్మలత, కె.లక్ష్మి ప్రతిభ కనబర్చినట్లు తెలిపారు. ఈ పోటీలను జిల్లా ప్రధాన కార్యదర్శి, జిల్లా క్రీడా అభివృద్ధి అధికారి పర్యవేక్షణలో నిర్వహించినట్టు తెలిపారు. రాష్ట్రస్థాయిలో కూడా జిల్లా క్రీడాకారులు ప్రతిభ కనబరచాలని ఆకాంక్షించారు.



## ఉద్యతంగా ప్రచారం

**(విశాఖ క్రైమ్, ప్రభాతవార్త)**



విశాఖ న్యాయవాదుల సంఘం ఎన్నికల సంబంధించి మంగళవారం ప్రచారం ముమ్మరంగా సాగింది, ఎన్నికలు ఏప్రిల్ 10 న ఎన్నికల అధికారి నిర్ణయించిన సంగతి విదితమే.వివిధ పదవులకు పోటీ చేస్తున్న అభ్యర్థులు సహచర న్యాయవాదులను కలిసి ప్రచారాన్ని నిర్వహించారు. తాము విజేతలమైతే నిర్వహించే ఎన్నికల మ్యానిఫెస్టోని అభ్యర్థులు తమ వైఖరిని స్పష్టం చేస్తున్నారు. ప్రధానంగా న్యాయవాదుల సంక్షేమం అభ్యున్నతి భీమా యువ న్యాయవాదులకు సహాయం వంటి అంశాలను ప్రస్తావిస్తున్నారు. ఇటీవల విశాఖపట్నం అసోసియేషన్ నుంచి ఐదుగురు బార్ కౌన్సిల్ సభ్యులు ఎన్నికైన విషయం తెలిసిందే. వారితో కూడా చర్చించి జాతీయస్థాయిలో న్యాయవాదులకు అందే ఫలాలను తీసుకొస్తామని చెబుతున్నారు. పోటీలో ఉన్న అభ్యర్థులు ప్రతి న్యాయవాదిని కలిసి తమను గెలిపించాలని క కోరుతున్నారు అధ్యక్ష స్థానానికి తొలి నామినేషన్ వేసిన ప్రముఖ న్యాయవాది శిష్ట శ్రీనివాస్ మూర్తి ఇలియాస్ వాసు ప్రతి న్యాయవాదిని కలిసి తాము చేపట్టే అభివృద్ధి కార్యక్రమాలు, అవగాహన సదస్సులు శిక్షణా శిబిరాల గురించి ప్రచారం చేస్తున్నారు. అలాగే మంగళవారం ఉపాధ్యక్షుడు స్థానానికి భాగ్యలక్ష్మి నామినేషన్ వేశారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించి అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు ఎన్నికల అధికారి ఏ ప్రభాకర్ రెడ్డి తెలిపారు. ఎన్నికల్లో బరిలో ఉన్న / నామినేచన్ వేయబోతున్న అభ్యర్థులకు సీనియర్ న్యాయ వాదులు పాక సత్యన్నారాయణ, గంట కుమారస్వామిలు బెస్ట్ ఆఫ్ లక్ చెప్పారు.

## సరికొత్త ఈఎస్ను విడుదల చేసిన లక్సస్ ఇండియా

**ఆరిలోవ, మార్చి 24, ప్రభాతవార్త**

లెక్సస్ ఇండియా నేడు భారతదేశంలో సరికొత్త ఈఎస్ 500ఇను విడుదల చేసింది. జపాన్ మొబిలిటీ షో 2025లో ప్రకటించిన ˜డిస్కవర్డ్ అనేది లెక్సస్ బ్రాండ్ తత్వానికి మూలస్తంభం. ఈ సందర్భంగా లెక్సస్ ఇంటర్నేషనల్ చీఫ్ ఇంజనీర్, కోహే చియాషి మాట్లాడుతూ.. భారత మార్కెట్ కోసం లెక్సస్ లైనప్లో ఈఎస్ చాలా కాలంగా అత్యంత ప్రజాదరణ పొందిన మోడళ్లలో ఒకటిగా ఉందని, నేడు మేము సరికొత్త ఈఎస్ 500ఇని విడుదల చేయడం చాలా ఆనందంగా ఉందని, డ్రైవింగ్ పనితీరు, సౌకర్యం, భద్రతకు విలువనిస్తూ, కొత్త ఈఎస్ కుటుంబంలో భాగం కావాలని ఆకాంక్షించే వినియోగదారుల కోసం ఈ ఫీచర్రిచ్ వాహనం తయారు చేశాము. అంతిమంగా సరికొత్త, అపూర్వమైన సెడాన్ అనుభవాన్ని అందిస్తుందని వివరించారు. లెక్సస్ ఇండియా అధ్యక్షుడు హికారు ఇకెయుచి మాట్లాడుతూ.. సరికొత్త లెక్సస్ భారతదేశంలో విలాసవంతమైన రవాణా భవిష్యత్తుపై మాకున్న దృక్పథానికి ఈఎస్ 500ఇ ప్రతీక. భారత మార్కెట్ కోసం మా మొట్టమొదటి బి ఈవి ని అందుబాటులోకి తీసుకురావడం ద్వారా, విద్యుదీకరణకు మా మల్టీపాత్వే విధానాన్ని, దేశంలో సుస్థిర రవాణాను ప్రోత్సహించాలనే మా నిబద్ధతను మేము మరింత కట్టుబడి ఉంటున్నామన్నారు.ఈ కొత్త ఈఎస్ బ్రాండ్ వారసత్వాన్ని ముందుకు తీసుకువెళుతుందని, వినియోగదారుల ఆనందాన్ని సరికొత్త స్థాయికి తీసుకెళుతుందని, తద్వారా లెక్సస్ అనుభవాన్ని మరింతగా నిర్వచిస్తుందని మేము విశ్వసిస్తున్నామని ధీమా వ్యక్తం చేశారు.

## వంట చేస్తున్న మహిళపై మరుగుతున్న కూర పోసిన వ్యక్తి

**- మహిళకు కాలిన గాయాలు.. పీ.ఎంపీపాలెం పోలీసుల కేసు నమోదు**

**(విశాఖ క్రైమ్, ప్రభాతవార్త)**



మధురవాడ పరిధిలోని వాంబే కాలనీ˜క్తై బ్లాక్లో మంగళవారం జరిగిన ఘర్షణలో ఓ మహిళ కాలిన గాయాలతో ఆసుపత్రిలో చేరింది. పోలీసుల వివరాల ప్రకారం, వాంబే కాలనీ˜క్తై బ్లాక్లో నివసించే సంపంగి ఈశ్వరరావుతో స్థానిక మహిళ మడుగుల పైడితల్లికి కొంతకాలంగా విభేదాలు ఉన్నాయి.మంగళవారం మధ్యాహ్నం సుమారు 12.30 గంటల సమయంలో పైడితల్లి ఇంటి వద్ద కట్టెల పొయ్యిపై వంట చేస్తుండగా, మద్యం మత్తులో అక్కడికి వచ్చిన ఈశ్వరరావు అసభ్య పదజాలంతో ఆమెను దూషించినట్టు బాధితురాలు ఫిర్యాదులు పేర్కొంది. దీనిపై ఆమె అభ్యంతరం వ్యక్తం చేయగా, ఆగ్రహానికి లోనైన నిందితుడు పొయ్యిపై మరుగు తున్న కూరను ఆమెపై పోసాడు.ఈ ఘటనలో మహిళ కుడిచేయి, ఛాతీ, పొట్ట భాగాల్లో కాలిన గాయా లు కావడంతో వెంటనే చికిత్స నిమిత్తం గాయత్రి ఆసుపత్రికు తరలించారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు పీ.ఎం.పాలెం సిఐ బాలకృష్ణ నేతృత్వంలోని ఎస్సై సంతోష్ కేసునమోదుచేసి దర్యాప్తు చేపట్టారు.

## ఉగ్రదాడులపై ఆపరేషన్ ఫాల్కన్ మాక్ డ్రిల్

**- ఆక్టోపస్ ఆధ్వర్యంలో స్టీల్ప్లాంట్, బీడీఎల్లో సమగ్ర విన్యాసాలు**

**(విశాఖ క్రైమ్, ప్రభాతవార్త)**



ఆంధ్రప్రదేశ్ పోలీస్ ఆక్టోపస్ ఆధ్వర్యంలో విశాఖలోని రాష్ట్రీయ ఇస్పాత్ నిగమ్ లిమిటెడ్ , భారత్ డైనమిక్స్ లిమిటెడ్ కేంద్రాలపై వరుస ఉగ్రదాడుల పరిస్థితులను ప్రతిబింబిస్తూ˜ఆపరేషన్ ఫాల్కన్ పేరుతో సమగ్ర మాక్ డ్రిల్ నిర్వహించారు.విశాఖపట్నంలో నిర్వహించిన ఈ డ్రిల్లో, ప్రణాళిక ప్రకారం ఐదుగురు ఉగ్రవాదులు ఆయుధాలతో స్టీల్ప్లాంట్, బీడీఎల్ ప్రాంగణాల్లోకి చొరబడి బయట ఉన్న వారిపై కాల్పులు జరిపి, అనంతరం లోపలికి ప్రవేశించినట్లు ఊహించారు. సమాచారం అందుకున్న ఆక్టోపస్ బృందాలు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని వ్యూహాత్మకంగా ఆపరేషన్ చేపట్టాయి. ఉగ్రవాదులను నిర్వీర్యం చేసి, బందీలను సురక్షితంగా బయటకు తీసుకువచ్చినట్లు డ్రిల్లో ప్రదర్శించారు.ఈ విన్యాసాలు విశాఖ నగర పోలీస్ కమిషనర్ మార్గదర్శకత్వంలో జరిగాయి. డ్రిల్కు ముందు సమన్వయం మెరుగుపర్చేందుకు ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇందులో డీఎస్పీలు కృష్ణ, రాంబాబు, మధుసూధనరావు, ఇన్స్పెక్టర్లు ఈడే శ్రీనివాసరావు, పి.సతీష్, శివాజీ, ఎస్.నీలకంఠేశ్వరరావు, రామోహన్రావు, మహేష్ తదితరులతో పాటు ఫైర్, ట్రాఫిక్, రెవెన్యూ, మెడికల్, సేఫ్టీ, ఎస్బీ విభాగాల అధికారులు పాల్గొన్నారు. మాక్ డ్రిల్లో జిల్లా ఏఆర్ విభాగానికి చెందిన బాంబ్ డిస్పోజల్ బృందం, డాగ్ స్క్వాడ్, ఇతర పోలీసు బలగాలు కూడా పాల్గొని అత్యవసర పరిస్థితుల్లో సమిష్టి స్పందన సామర్థ్యాన్ని ప్రదర్శించాయి.





## గంభీరం స్వర్ణ గ్రామం డీడి ఆకస్మిక తనిఖీ

**ఆనందపురం, మార్చి 24, ప్రభాతవార్త :**



ఆనందపురం మండలంలోని గంభీరం స్వర్ణ గ్రామాన్ని డిప్యూటీ డైరెక్టర్ ఎం. శివప్రసాద్ (ఐ ఎఫ్ ఎస్ ) మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్వర్ణ గ్రామంలో ప్రజలకు అందిస్తున్న సేవలపై పై ఆరా తీశారు. స్వర్ణ గ్రామం లో ఉచితంగా అందిస్తున్న సేవలపైన, వాట్సాప్ గవర్నన్స్ పైన విస్తృతంగా ప్రచారం చెయ్యాలని సూచించారు. అలాగే స్వర్ణ గ్రామాల పని తీరుపై ఆరా తీసి సకాలంలో హాజరు కాని వారిపై చర్యలు తీసుకుంటామని చెప్పారు. యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే మిస్సింగ్ డేటా రెండు వారాలలోపు పూర్తి చెయ్యాలని ఆదేశించారు. అనుమతి లేకుండా డిప్యూటేషన్ పై స్వర్ణ గ్రామ సిబ్బంది వెళ్ళడానికి వీలు లేదని హెచ్చరించారు. స్వర్ణ గ్రామం సిబ్బంది అందరు ప్రజలకు అందుబాటులో ఉంటూ జవాబు దారిగా ఉండాలని సిబ్బందిని ఆదేశించారు. జిల్లా, మండలం స్థాయి అధికారులు తరచుగా స్వర్ణ గ్రామాలను తనిఖీ చేసి లోపాలను సరి చెయ్యాలని తెలిపారు. అయన వెంట స్వర్ణ గ్రామం జిల్లా ఇంచార్జి ఉషారాణి, భీమిలి డివిజనల్ అభివృద్ధి అధికారి నిర్మలాదేవి , ఎంపీడీఓ వి. జానకి, మండల స్వర్ణ గ్రామం అధికారి జి ఏ వి శ్రీరామ మూర్తి, పంచాయతీ అభివృద్ధి అధికారి పి. సురేష్ బాబు, స్వర్ణ గ్రామం సిబ్బంది పాల్గొన్నారు.

## టీబీ వ్యాధిపై అవగాహన ర్యాలీ

**ఆనందపురం, మార్చి 24, ప్రభాతవార్త**



ప్రపంచ క్షయ వ్యాధి నిర్మూలన దినోత్సవం సందర్భంగా ఉత్తరాంధ్ర సామాజిక గ్రామీణ వైద్యుల సంఘం ఆధ్వర్యంలో మండలంలోని వేములవలలో మంగళవారం పి హెచ్ సి సిబ్బంది సహకారంతో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పి హెచ్ సి సి.హెచ్.ఓ. జి శ్రీనివాస్ మాట్లాడుతూ 20 రోజులు దగ్గు తగ్గకపోయినా, శరీరంలో ఎక్కడైనా లింప్ ,(గవద బిళ్ళలు) కనిపించిన, సాయంత్రం పూటజ్వరం వచ్చినట్లు ఎక్కువ రోజులు అనిపించిన, వెంటనే ఆసుపత్రిని సంప్రదించాలని కోరారు. టీబీ వ్యాధికి ఆరు నెలలైనా, సంవత్సరమైనా, పూర్తిగా మందులు ఉచితంగా లభిస్తాయని అన్నారు. ఉత్తరాంధ్ర గ్రామీణ వైద్యుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు జంగం జోషి మాట్లాడుతూ ప్రభుత్వం 2030 నాటికి క్షయ వ్యాధిని పూర్తిగా నిర్మూలించాలని ప్రభుత్వం పనిచేస్తుందని గ్రామీణ వైద్యులు, ఆరోగ్య కార్యకర్తలుగా మీ వంతు బాధ్యతగా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ల్యాబ్ ఇన్ ఛార్జ్ ఈశ్వరరావు, హెచ్ వి, బి.పార్వతమ్మ మండల ఆర్ఎంపి వైద్యుల అధ్యక్ష కార్యదర్శులు, పోతు రెడ్డి సుధాకర్ రెడ్డి, నాగేశ్వరరావు, పచ్చిపులుసు కనకారావు, ఉపాధ్యక్షులు రామకోటేశ్వరరావు, గొట్టుముక్కల రఘు, వినోద్ కుమార్, కిరణ్ కుమార్, చంద్రశేఖర్, నాయుడు, భాస్కర్, మహిళ.కాంచనదేవి పాల్గొన్నారు.

## అక్షయపాత్ర ఫౌండేషన్ ద్వారా విద్యార్థులకు పండ్లు పంపిణీ కార్యక్రమం

**ఆనందపురం, మార్చి 4, ప్రభాతవార్త:**



ఆనందపురం మండలంలోని గంభీరంలో ఉన్న అక్షయపాత్ర వంటశాల నిర్వాహకులు మంగళవారం విద్యార్థులకు పండ్లను పంపిణీ చేశారు. ఐదు బిలియన్ భోజనాల పండుగ సందర్భంగా ఆనందపురం , భీమునిపట్నం, మధురవాడలో ఉన్న 191 ప్రభుత్వ పాఠశాలలులోని 12,700 మంది విద్యార్థులకు పండ్లను పంపిణి చేసినట్టు గంభీరం వంటశాల ఆపరేషన్ మేనేజర్ ప్రవీణ్ తెలిపారు.

## ఘనంగా అభయ గణపతి ఆలయ వార్షికోత్సవ వేడుకలు

**ఆరిలోవ,మార్చి 24, ప్రభాతవార్త**



తూర్పు నియోజకవర్గం జీవీఎంసీ 12వ వార్డు సాలిపేట, పెదగదిలి ప్రాంతాల ప్రజల ఆరాధ్య దైవం శ్రీ అభయ గణపతి ఆలయ వార్షికోత్సవ వేడుకలు ఆలయ అధ్యక్షులు నీలి పోలయ్య ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. వేకువ జాము నుండే స్వామివారికి విశేష పూజలు, అభిషేకాలు జరిగాయి. మధ్యాహ్నం ఆలయ ప్రాంగణంలో ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాటు చేసిన మహా అన్న సమారాధనకు వివిధ ప్రాంతాల నుండి ప్రజలు, భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామి వారి ప్రసాదం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ సలహాదారులు నీలి అప్పలరాజు, కార్యదర్శి నీలి శ్రీనివాసరావు, గౌరవ అధ్యక్షులు బేతా శ్రీను, ఉపాధ్యక్షులు దొడ్డి వాసు, కోశాధికారి ఇమంది ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## హైటెక్స్ వద్ద హెల్త్కేర్ భవిష్యత్తుకు స్పాట్లైట్

**ఆరిలోవ, మార్చి 24, ప్రభాతవార్త**

భారతదేశంలో అతిపెద్ద వైద్య పరికరాల ప్రదర్శనగా పేరుగాంచిన మెడికాల్, తన 46వ ఎడిషన్తో మళ్లీ హైదరాబాద్కు చేరనుంది. దేశవ్యాప్తంగా ఆరోగ్య సంరక్షణ వ్యవస్థను రెండు దశాబ్దాలుగా అనుసంధానిస్తున్న ఈ ప్రదర్శన, 20 ఏళ్ల ప్రయాణానికి గుర్తుగా నిలుస్తోంది. వచ్చేనెల ఏప్రిల్ 4, 5, 6 తేదీల్లో హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్లో నిర్వహించబడనున్న మెడికాల్ హైదరాబాద్ లో 300కు పైగా ఎగ్జిబిటర్లు పాల్గొననున్నారు. అలాగే, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్ర పరిసర ప్రాంతాల నుండి 6వేలకు పైగా వైద్యులు, ఆసుపత్రి యజమానులు ఆరోగ్య రంగ నిర్ణయాధికారులు హాజరుకానున్నారు. హైదరాబాద్ ఎడిషన్ కూడా అదే ఉత్సాహాన్ని కొనసాగిస్తూ, ఆసుపత్రి కొనుగోళ్లకు సమగ్ర వేదికగా పనిచేస్తుంది, ఒకే చోట విస్తృత ప్రోడక్టులు, పరిష్కారాలను పరిచయం చేస్తుంది. వైద్య పరికరాలు, ఉపకరణాలు, రోగనిర్ధారణ, ప్రయోగశాల పరిష్కారాలు, ఆసుపత్రి మౌలిక సదుపాయాలు, ఫర్నిచర్, శస్త్రచికిత్సా పరికరాలు, వినియోగ వస్తువులు, అలాగే డిజిటల్ హెల్త్, హెల్త్కేర్ ఏఐ వ్యవస్థలు వంటి విస్తృత సమర్పణలను మెడికాల్ ప్రదర్శిస్తుంది. ఈ ప్రదర్శన ఆసుపత్రులకు ప్రత్యేకించి చిన్న, మధ్య తరహా సంస్థలకు, సాంకేతిక పరిజ్ఞానాన్ని పోల్చడం, సరఫరాదారులతో చర్చించడం, పెట్టుబడి నిర్ణయాలు తీసుకోవడం కోసం విలువైన అవకాశాన్ని అందిస్తుంది. ఈ ఏడాది ఎడిషన్లో ప్రధాన ఆకర్షణగా˜మేక్ ఇన్ ఇండియా˜ వైద్య సాంకేతికతలకు ప్రత్యేక ప్రాధాన్యం ఇవ్వబడుతోంది. దేశీయ ఆరోగ్య సంరక్షణ అవసరాలను దృష్టిలో ఉంచుకుని, భారతీయ తయారీదారులు అధిక నాణ్యతతో పాటు తక్కువ ఖర్చుతో కూడిన వినూత్న పరిష్కారాలను విస్తృతంగా ప్రదర్శించనున్నారు.

## భద్రయ్యపేట గ్రామంలో క్వారీలు ఏర్పాటును వ్యతిరేకించిన ప్రజలు

**పద్మనాభం, మార్చి 24, ప్రభాతవార్త**



మండలంలో రెడ్డిపల్లి గ్రామ పరిధిలో భద్రయ్యపేట గ్రామం వద్ద క్వారీలు ఏర్పాటును గ్రామ ప్రజలు పూర్తిగా వ్యతిరేకించారు. మంగళవారం విశాఖపట్నం కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో రెడ్డిపల్లి మధుర గ్రామం భద్రయ్యపేట గ్రామ సమీపంలో జి వెంకట హరివర్మ, మెస్సర్స్ విష్ణుప్రియ గ్రానైట్స్, మెస్సర్స్ నాగభూషణం వారు సర్వే నెంబరు 293,294,295 ల నందు లక్షల హెక్టార్లలో రాయి,గ్రావెల్, రోడ్డు మెటల్,కృత్రిమ ఇసుక తవ్వకాలు చేపట్టడానికి ఏర్పాటు చేసిన ప్రజాభిప్రాయ సేకరణలో పై రెండు గ్రామాల ప్రజలు వ్యతిరేకించారు. ఈ సందర్భంగా పుప్పాల లక్ష్మణరావు, కృష్ణలతో పాటు పలువురు గ్రామ ప్రజలు మాట్లడారు.తమ గ్రామ పరిధిలో క్వారీల నిర్వాహణకి అనుమతులు ఇవ్వదని వారు హెచ్చరించారు. ఇప్పటికే గ్రామంలో పలువురు ఇటీవల కిడ్నీవ్యాధి బారిన పడి మృతిచెందారని,అలాగే క్వారీలకి ఇవ్వనున్న కొండ పరిసర ప్రాంతాలు పూర్వం నుండి పశువులు, గొర్రెలు, మేకలు మేతకు ఉపయోగపడుతుందని,క్వారీలకిస్తే వచ్చే కాలుష్యం వలన పశు సంపద నష్టపోతుందని, భద్రయ్యపేట గ్రామం ఖాళీ చేయాల్సి వస్తుందని, వారు ఆవేదన వ్యక్తం చేసారు. ప్రజాభిప్రాయ సేకరణను దిక్కరించి క్వారీలు నిర్వహిస్తే సహించేది లేదని ప్రజలు తీవ్రంగా హెచ్చరించారు. ఈ ప్రజాభిప్రాయ సేకరణ అంశాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లనున్నట్లు డి ఆర్ ఓ శైలజ,కాలుష్య నియంత్రణ మండలి శాఖ ఈ ఈ ముకుందరావు చెప్పారు. ఈ కార్యక్రమంలో నాయకులు దామోదరరావు, పుప్పాల అప్పలరాజు, సామాజి కార్యకర్త రామారావు ప్రజలు పాల్గొన్నారు.



## గ్యాస్ కొరత కారణంగా హోటల్స్ రెస్టారెంట్స్ మూసివేత...



ఎలమంచిలి, మార్చి 24, ప్రభాతవార్త

నిత్యావసర వస్తువులు ధరలు పెరుగుదల, గ్యాస్ కొరత కారణంగా నిర్వహణ ఖర్చులు నియంత్రించు కోవడానికి తప్పని పరిస్థితుల్లో పట్టణములోని హోటల్స్ రెస్టారెంట్లు మూసివేస్తున్నట్లు యజమానులు ప్రకటించారు. ఖర్చులు పెరిగిపోయి గ్యాస్ అందుబాటులోకి లేకపోవడమే ప్రధాన కారణమని తెలిపారు. కనీసం ఒక్కరోజైనా హోటల్స్ రెస్టారెంట్లను మూసివేస్తే ఖర్చులు నియంత్రచుకోవచ్చని అన్నారు.

## పి ఆర్ సి కమిటీ చైర్మన్ వెంటనే నియమించాలి

### యుటిఎఫ్ ఆధ్వర్యంలో తహశీల్దార్‌కు వినతి పత్రం

ఎలమంచిలి, మార్చ్ 24, ప్రభాతవార్త



నియోజకవర్గ కేంద్రం రాష్ట్ర సంఘం యుటిఎఫ్ (ఉపాధ్యాయ ఐక్య సంఘం) పిలుపుమేరకు తాసిల్దార్ కార్యాలయం వద్ద మంగళవారం నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. మధ్యాహ్నం రెండు గంటల నుండి ఐదు గంటల వరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు. అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి అనకాపల్లి జిల్లా అధ్యక్షులు శ్రీలక్ష్మి మాట్లాడుతూ వి ఆర్ సి కమిషన్ చైర్మన్ వెంటనే నియమించాలని, 29 శాతం ఐఆర్ ప్రకటించాలని, డి ఎ బకాయిలు, 11వ పి.ఆర్.సి ఆర్థిక బకాయిలు, ఉద్యోగుల పెన్షనర్ల ఆర్థిక బకాయిలు చెల్లించాలని, మెమో 57 అమలు చేయాలని, హెల్త్ కార్డుల సమస్యలను పరిష్కరించాలని, 1998 ,2008 డీఎస్సీ ఉపాధ్యాయులు ఉద్యోగ భద్రత కల్పించాలని, కోవిడ్ సమయంలో మరణించిన ఉద్యోగ ఉపాధ్యాయ కుటుంబాలకు కారుణ్య నియామకాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిలర్ ఈ.ఎల్లయ్య బాబు, ఎంవి అప్పారావు, జిల్లా కార్యదర్శి ఉప్పాడ రాము, మండల నాయకులు జి వి రాణి, సీతా బాలాజీ, కొండయ్య, కె.వి నాగరాజు, ఎం శ్రీనివాసరావు, సూర్యలక్ష్మి, రాజబాబు, నాగిరెడ్డి చక్రవర్తి, మల్లికార్జున్ రావు, ఎస్ రాయవరం, మునగపాక, అచ్యుతాపురం, రాంబిల్లి, ఎలమంచిలి మండలాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం...

ఎలమంచిలి మార్చి 24 ప్రభాతవార్త

మండలంలోని 33/11 కె.వి పురుషోత్తపురం సబ్‌స్టేషన్ పరిధిలో మెయింటినెన్స్ పనుల నిమిత్తం నేడు అనగా బుధవారం విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రాజశేఖర్ ఓ ప్రకటనలో తెలిపారు. విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడు గ్రామాలు పివిఎన్ఆర్ పేట, బయ్యవరం, పులపర్తి, పురుషోత్తపురం, కృష్ణాపురం, లక్కవరం, పోతిరెడ్డి పాలెం, రుక్మిణి పురం, రేగుపాలెం, రామభద్రపురం, వెంక నాయుడుపాలెం, నాయినం పాలెం, లైన్ కొత్తూరు గ్రామాలకు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు విద్యుత్ సరఫరా అంతరాయం ఏర్పడుతుందని తెలిపారు. వినియోగదారులు సహకరించవలసిందిగా కోరారు.

## పేదలకు ఇళ్ల స్థలాలు, ఇళ్ల నిర్మాణానికి 5 లక్షల సాయం అందించాలి సిపిఐ డిమాండ్




ఎస్.రాయవరం మార్చి 24, ప్రభాతవార్త

రాష్ట్రవ్యాప్త పిలుపు మేరకు పేదల భూమి, నివాస హక్కుల కోసం సిపిఐ భారత కమ్యూనిస్ట్ పార్టీ అనకాపల్లి జిల్లా సమితి ఆధ్వర్యంలో మంగళవారం నిరసన ప్రదర్శన నిర్వహించారు. అడ్డురోడ్డు సెంటర్‌లోని ఎన్టీఆర్ విగ్రహం నుండి ఆర్డీవో కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆర్డీవో కార్యాలయంలో ఏ ఓ నాగరాజు కి తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి రాజాన దొరబాబు మాట్లాడుతూ..ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. ఆయన ప్రసంగంలోని సాగు భూములకు పట్టాలివ్వాలని దశాబ్దాల కాలంగా సాగు చేసుకుంటున్న పేద రైతులకు తక్షణమే భూమి పట్టాలు మంజూరు చేయాలన్నారు. భూములపై హక్కు లేక పేదలు అనేక ఇబ్బందులు పడుతున్నారని నివసించడానికి నీడ లేని ప్రతి పేద కుటుంబానికి ఇంటి స్థలం కేటాయించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని, కేవలం స్థలం ఇస్తే సరిపోదని, ప్రస్తుత ధరల దృష్ట్యా ఇల్లు నిర్మించుకోవడానికి ప్రతి లబ్ధిదారునికి 5 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఈ సమస్యలను పరిష్కరించకపోతే, పేదల పక్షాన పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ కార్యవర్గ సభ్యులు పరమేశ్వరి , ఫణింద్ర కుమార్, జిల్లా సభ్యులు బి.బాబ్జి మండల సమితి నాయకులు జమీలు, నాగేశ్వరరావు,కార్యకర్తలు మణికంఠ ,జగదీష్, సింహాద్రి, అజయ్ ప్రజలు పాల్గొన్నారు.

## శాసనమండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణను పరామర్శించిన గోవింద్

ఎలమంచిలి ,మార్చి 24, ప్రభాతవార్త



కొద్దిరోజులు క్రితం అనారోగ్యానికి గురైన వైసిపి శాసనమండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ ను మాజీ ఎంపీపీ, వైయస్సార్సీపి రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ బోదుపు గోవింద్ పరామర్శించారు. ఈ సందర్భంగా బొత్స సత్యనారాయణ ఆరోగ్య పరిస్థితిపై ముచ్చటించారు. పరామర్శించిన వారిలో వైసీపీ నాయకులు మాజీ ఎంపీపీ బోద్దపు ఎర్రయ్య దొర, మండల పార్టీ అధ్యక్షుడు కొల్లి త్రినాధరావు, ఎడ్ల వాసు, మాజీ కౌన్సిలర్లు గొర్ల వెంకట్, సంతోష్, వర్మ, ఏ బి ఎల్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## వేములపూడి పుస్తక నిక్షిప్త కేంద్రం సందర్శించిన గ్రంథాలయ అధికారిణి



నర్సీపట్నం,మార్చి 24,ప్రభాతవార్త

నర్సీపట్నం శాఖా గ్రంథాలయాధికారిణి పీ.దమయంతి మండలంలోని వేములపూడి గ్రామంలోని పుస్తక నిక్షిప్త కేంద్రాన్ని మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. కేంద్రం అభివృద్ధికి సంబంధించి పలు సూచనలు చేశారు. అలాగే సేవలను మరింత మెరుగుపరచాలని సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో కేంద్రం నిర్వాహకులు పాల్గొన్నారు.

## ఇంటి పన్నుల 50 శాతం రాయితీకి 6 రోజులు మాత్రమే గడువు

### 50 శాతం రాయితీపై ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నాం -ఒక్క రోజులో 25 లక్షలు వసూలు -జీవీఎంసీ జోనల్ కమిషనర్ చక్రవర్తి

అనకాపల్లి మార్చి 24 (ప్రభాతవార్త)



గ్రేటర్ విశాఖ నగరపాలక సంస్థలో ఇంటి పన్నులు చెల్లించే లబ్ధిదారులకు ప్రభుత్వం 50 శాతం రాయితీ ఇస్తూ ఈ నెల 30 తేదీ వరకు సువర్ణ అవకాశం కల్పించింది. ఇందులో భాగంగా అనకాపల్లి జీవీఎంసీ జోన్ పరిధిలో ఉన్న ఇంటి పన్ను తదితర ఆస్తి పన్నులు చెల్లించే ప్రజలకు ఇదొక మంచి అవకాశం గా చెప్పవచ్చు. దీనిపై జీవీఎంసీ జోనల్ కమిషనర్ చక్రవర్తి ప్రత్యేక దృష్టి సారించి స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తూ 50 శాతం రాయితీ ఇంటి పన్నులు చెల్లించే లబ్ధిదారులకు కలిగే ప్రయోజనాలపై అవగాహన కల్పిస్తున్నారు. ఇందులో భాగంగా మంగళవారం పట్టణంలోని పలు ప్రాంతాల్లో జీవీఎంసీ జోనల్ కమిషనర్ చక్రవర్తి తమ సిబ్బందితో జీవీఎంసీ కి చెల్లించవలసిన టాక్స్ లక్ష రూపాయలు పైబడి ఉన్న బకాయిదారుల వద్దకు స్వయంగా వెళ్లి 50 శాతం రాయితీ కల్పిస్తూ వసూలు చేసే కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా కమిషనర్ చక్రవర్తి మాట్లాడుతూ ప్రజలకు ఆర్థిక లబ్ది చేకూర్చాలని లక్ష్యంతో ప్రభుత్వం కల్పించిన 50 శాతం రాయితీ గడువు ఈనెల 30 తేదీ తో ముగిస్తుందన్నారు. ఇక కేవలం ఆరు రోజులు మాత్రమే గడువు ఉండటంతో పన్నులు చెల్లించే ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని లబ్ధి పొందాలని విజ్ఞప్తి చేశారు. ఆటోల ద్వారా ప్రచారం చేయిస్తున్నామన్నారు. మంగళవారం జరిపిన స్పెషల్ డ్రైవ్ ద్వారా సుమారుగా 25 లక్షలు రూపాయలు వసూలు చేసినట్లుగా ఆయన తెలిపారు. ప్రజలు కూడా పన్నులు చెల్లించేందుకు ఉత్సాహం చూపుతున్నారని, 30 తేదీ లోగా గరిష్టంగా వసూలు కావచ్చని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

## తాళ్లపాలెం గ్రంథాలయం వార్షిక తనిఖీ




కసింకోట, మార్చి 24, ప్రభాతవార్త

మండలంలోని తాళ్లపాలెంలో గల గ్రంథాలయాన్ని ఉమ్మడి విశాఖ జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి బుర్రి కుమార రాజా మంగళవారం తనిఖీ చేశారు. గ్రంథాలయ పరిశుభ్రతను, పాఠకుల హాజరు, రికార్డులను నిర్వహించు విధానాన్ని పరిశీలించారు. గ్రంథాలయానికి పాఠకులను పెంచాలని గ్రంథాల అధికారి ని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాల అధికారి కే. జగన్నాథం పాల్గొన్నారు.

## వర్కింగ్ జర్నలిస్టుల సేవలు ప్రశంసనీయం : చింతకాయల విజయ్

### జర్నలిస్టులకు రెండు సార్లు ఇళ్ల స్థలాలు ఇచ్చాం.. త్వరలో మెడికల్ క్యాంప్ ఏర్పాటు.. ఘనంగా ఎపిఈఎంజెఏ అనకాపల్లి జిల్లా మహాసభ




(నర్సీపట్నం, ప్రభాతవార్త)

నాయకుల ఐడియాలజీ పెంచడంలో పత్రికలతో పాటు పాత్రికేయుల సూచనలు సలహాలు కూడా ఎంతో దోహదపడతాయని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ అన్నారు. జర్నలిస్టులపై, వారు రాసిన వార్తలపై కేసులు పెట్టడానికి నేను వ్యతిరేకమని చెప్పారు. జర్నలిస్టులకు నర్సీపట్నంలో ఇళ్ల స్థలాలు ఇప్పించడంలో స్పీకర్ ముందున్నారని చెప్పారు రెండు తపాలు నర్సీపట్నం విలేకరుల స్థలాలు ఇవ్వడం జరిగిందన్నారు నర్సీపట్నం అసెంబ్లీ నియోజకవర్గం నిర్వహించడానికి ఒక వైద్య శిబిరాన్ని కూడా త్వరలో ఏర్పాటు చేస్తానని అన్నారు. జర్నలిస్ట్ నాయకులు కోరిన విధంగా రాష్ట్రంలో జర్నలిస్టులకు పెన్షన్ సౌకర్యాన్ని కల్పించే అంశాన్ని తన స్థాయిలో ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తానని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. నర్సీపట్నంలోని కృష్ణా ప్యాలెస్‌లో ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్ట్ అసోసియేషన్ (ఎపిఈఎంజెఏ) అనకాపల్లి జిల్లా మహాసభను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో జర్నలిస్టుల సేవలు మరువలేనివని కొనియాడారు. ఎక్కడ ఏ సమస్య ఉన్నా దానిని వెలికితీసి, అధికారుల, నాయకుల దృష్టికి తీసుకువెళ్లడంలో విలేకరులు ఎల్లప్పుడూ ముందుంటారని ప్రశంసించారు. జర్నలిస్టులకు అత్యంత ఉన్నత గౌరవం దక్కాలని తమ సిద్ధాంతాలు చెబుతున్నాయని స్పష్టం చేశారు. చాలామంది సోషలిజం, ఫాసిజం, జర్నలిజం గురించి మాట్లాడుతుంటారని, అయితే జర్నలిజం అనేది అత్యున్నతమైన ఆలోచనలతో కూడుకున్నదని, అలాంటి వ్యక్తిత్వ లక్షణాలు ఉన్నవారి పేరు చిరస్థాయిగా నిలిచిపోతుందని ఆయన పేర్కొన్నారు. ఉదయం ఆరు గంటలకు నిద్రలేచిన వెంటనే వార్తా పత్రికల క్లిప్పింగులు, వార్తా వీడియోలు చూసిన తర్వాతే తన దినచర్య మొదలవుతుందని చింతకాయల విజయ్ తెలిపారు. ప్రజా సమస్యలకు సంబంధించిన వార్తలను ఎప్పటికప్పుడు నాయకులకు, అధికారులకు పంపించడం తనకు అలవాటుగా మారిందన్నారు. 45 సంవత్సరాల సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న నారా చంద్రబాబు నాయుడు వద్ద ఒక గంట కూర్చుంటే ఎన్నో విషయాలు నేర్చుకోవచ్చని, ఆయన వద్ద ఉన్నప్పుడే తనకు ఆ విషయం తెలిసిందని వివరించారు. ఈ రోజుల్లో అన్ని సదుపాయాలు ఉన్నాయని, తాను జార్జ్ వాషింగ్టన్ యూనివర్సిటీలో పొలిటికల్ మేనేజ్‌మెంట్ చదివానని గుర్తుచేశారు. ఎలాంటి వనరులు అందుబాటులో లేని ఆ కాలంలోనే డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కొలంబియా వెళ్లి లైబ్రరీలో కూర్చుని థీసిస్ రాయడం, వివేకానందుడు చికాగోలో అద్భుతమైన ప్రసంగం చేయడం వెనుక వారి ఎంతో కృషి దాగి ఉందని, అలాంటి గొప్ప వారి ఆలోచనలను, సిద్ధాంతాలను ప్రపంచానికి తెలియజేయాల్సిన బాధ్యత జర్నలిస్టుల ద్వారానే నెరవేరుతుందని సూచించారు. వృత్తిపరమైన పనుల్లో తలమునకలై జర్నలిస్టులు తమ ఆరోగ్యంపై తగిన శ్రద్ధ చూపడం లేదని చింతకాయల విజయ్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో జర్నలిస్టులందరికీ త్వరలో ఒక హెల్త్ క్యాంపు నిర్వహించాలని నిర్ణయించినట్లు ప్రకటించారు. విధి నిర్వహణలో ప్రమాదాలకు గురవుతున్న జర్నలిస్టులకు బీమా ఎంతో అవసరమని గుర్తించి, 50 వేల రూపాయల ఇన్సూరెన్స్ కోసం తన సొంత నిధులను అందిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. భవిష్యత్తులో ఏ అవసరం వచ్చినా తన పూర్తి సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని హామీ ఇచ్చారు. అనంతరం ప్రముఖ వ్యాపారవేత్త, కృష్ణా ప్యాలెస్ అధినేత గణపతి రాజు సూర్య బంగారాజు మాట్లాడుతూ.. జర్నలిస్టులు ఇంటర్వ్యూలు చేసే సమయంలో అవతలి వ్యక్తులు అసలు అంశాన్ని పక్కదారి పట్టిస్తున్నప్పుడు, తిరిగి వారిని ప్రధాన అంశంపైకి తీసుకురావాల్సిన బాధ్యత విలేకరులదేనని సూచించారు. ఈ మహాసభకు ఎపిఈఎంజెఏ రాష్ట్ర ఉపాధ్యక్షులు చింతల కిషోర్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో ఎపిఈఎంజెఏ స్టేట్ జనరల్ సెక్రెటరీ రామచంద్రరావు, ఏపీయూ డబ్ల్యూజె స్టేట్ డిప్యూటీ జనరల్ సెక్రెటరీ శివప్రసాద్, ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి సిహెచ్.బి.ఎల్ స్వామి, కార్యవర్గ సభ్యుడు నాగరాజు ఎపి ఈఎమ్ జెఏ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కిషోర్ చింతల, కార్యవర్గ సభ్యుడు వెంకట అప్పారావు,అనకాపల్లి జిల్లా అధ్యక్షుడు జోగినాయుడు, ప్రధాన కార్యదర్శి చంద్ర రావు, ఎపిఈఎమ్ జెఏ జిల్లా ఉపాధ్యక్షుడు విజయ్ తదితరులు పాల్గొన్నారు. సమావేశం అనంతరం అనకాపల్లి జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్ట్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది.

## హోం మంత్రి అనిత పుట్టినరోజు వేడుకల్లో జనసేన నేత బోడపాటి

(నక్కపల్లి ,ప్రభాతవార్త)



రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత పుట్టినరోజు సందర్భంగా జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి, సివిల్ సప్లై కార్పొరేషన్ డైరెక్టర్, పారామెడికల్ జాతీయ ఉపాధ్యక్షులు బోడపాటి శివ దత్ పాల్గొని పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా దేవుడు సంపూర్ణ ఆరోగ్య ప్రసాదించాలని కోరారు. ఆయనతోపాటు పలువురు యువకులు, మహిళలు, శుభాకాంక్షలు తెలిపారు. నక్కపల్లి పంచాయతీ కార్యదర్శి పివిపి రాజశేఖర్ అనితమ్మను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. వారితోపాటు నక్కపల్లి పట్టణానికి చెందిన టిడిపి నాయకులు అద్దూరి లోవరాజు, భూషణం, దేవరపు లోవరాజు, మీసాల ఉమామహేశ్వరరావు, కొప్పిసెట్టి వీరబాబు ,కక్కిరాల సురేష్, అద్దూరి పెద్ద లతోపాటు పలువురు నాయకులు ఉన్నారు.

## ఘనంగా జిల్లాస్థాయి భాషోత్సవ పోటీలు..

(నక్కపల్లి ప్రభాతవార్త)



జిల్లా స్థాయి భాషోత్సవాల పోటీలను మండలంలో చినదొడ్డిగల్లు హైస్కూలులో ఘనంగా నిర్వహించారు. ఈ పోటీలకు కన్వీనర్‌గా గొడిచర్ల హైస్కూల్ గజిటెడ్ ప్రధానోపాధ్యాయులు, సత్యకుమార్ వ్యవహరించారు. స్థానిక మండలవిద్యాశాఖాధికారులు కే.నరేష్, రుత్తల నాగన్నదొరలు ఈ పోటీలను పర్యవేక్షించారు. యలమంచిలి, ఎస్.రాయవరం, నక్కపల్లి, పాయకరావుపేట మండలాలనుండి వివిధపాఠశాలల విద్యార్థులు ఈ పోటీలలో పాల్గొన్నారు.ప్రాథమిక మరియు ఉన్నత పాఠశాల స్థాయిలో విద్యార్థులకు పద్యపఠనం, స్టోరీ టెల్లింగ్ వంటి పోటీలను తెలుగు,హిందీ,ఇంగ్లీష్ లలో నిర్వహించారు. ఇటీవల మండల స్థాయిలో జరిగిన పోటీలలో విజేతలైన ముగ్గురువిజేతలు చొప్పున ఈ పోటీలకు హాజరయ్యారు.ఈ సందర్భంగా న్యాయ నిర్ణేతలుగా హాజరయిన తెలుగు ఉపాధ్యాయుడు ఎన్.వి.ఎస్.ఆచార్యులు, స్థానిక హైస్కూల్ ఉపాధ్యాయుడు వై.వి.రమణ ఈపోటీలకు సంబంధించిన నియమనిబంధనలను తెలియజేశారు. ఈ పోటీలను తెలుగు విభాగంలో ఎన్.వి.ఎస్.ఆచార్యులు, మాతా సత్యనారాయణ, ఆంగ్ల విభాగంలో వై.వి.రమణ, హిందీ విభాగంలో ఇతర మండలాల ఉపాధ్యాయులు న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో పలు మండలాల నుండి వచ్చిన ఉపాధ్యాయులు హాజరయ్యారు.

## నీటిని పొదుపు చేయాలి

కసింకోట, మార్చి 24, ప్రభాతవార్త




ప్రతి ఒక్కరూ నీటిని పొదుపు చేయాలని స్థానిక సాగర సిమెంట్ కంపెనీ ప్రతినిధులు అన్నారు. ప్రపంచ నేటి దినోత్సవం సందర్భంగా బయ్యవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు విద్యార్థులతో సభా కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ నీటిని పొదుపు చేయాలని చెప్పారు. నేటి నువ్వు వృధా చేస్తే రానున్న కాలంలో ప్రజలు నీటి ఎద్దడికి గురవుతారని, తద్వారా మానవ జీవనానికి మనుగుడా దెబ్బతింటాడని చెప్పారు. వాడకం నీరు మొక్కలకు చెట్లకు మళ్లించాలని మళ్లించాలని సూచించారు. ఇంకా నీటి గుంతల ఏర్పాటు చేసి నీటిని నీటిని నిలవ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు జీవి రమణ, కె.వి. రవి, డి శ్రీదేవి, జి రత్నాకర్, వీరమణి, జోగి నాయుడు, ఎన్ .సత్య రావు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## హోంమంత్రి అనితమ్మ పుట్టినరోజు వేడుకల్లో టిడిపి నాయకులు

నక్కపల్లి, ప్రభాతవార్త



రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత పుట్టినరోజు సందర్భంగా నక్కపల్లి పట్టణానికి చెందిన పలు టిడిపి నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర స్వామి బొమ్మను బహుకరించారు శుభాకాంక్షలు తెలిపిన వారిలో మీగడ సత్యనారాయణమూర్తి, పెద్దిరెడ్డి రమేష్, అల్లాడ తాతారావు, కెవి సత్యనారాయణ, బీసీ నాయకుడు కోసూరు శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.

## ఆకట్టుకున్న చిన్నారుల ప్రదర్శన

అనకాపల్లి మార్చి 24 ప్రభాతవార్త



అనకాపల్లి నూకాంబిక అమ్మవారి జాతర మహోత్సవాల్లో భాగంగా స్థానిక ఎన్టీఆర్ గ్రౌండ్‌లో ఏర్పాటుచేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకుంటున్నాయి. 8వ రోజు అనేక కార్యక్రమాలు ఆద్యంతం ఆకట్టుకున్నాయి. వివిధ ప్రాంతాల నుంచి కళాకారులు, నృత్యకారులు పలు ప్రదర్శనలు ఇచ్చారు. గాజువాకకు చెందిన నిర్మల డాన్స్ అండ్ మ్యూజిక్ అకాడమీ విద్యార్థుల ప్రదర్శన ఆహుతులను కట్టిపడేసింది. చిన్నారులు తనుస్య, షణ్ముఖ, రేణుక, ప్రత్యక్ష, పూజిత తదితరులు వేషధారణలతో ప్రదర్శించిన భరతనాట్యం చూపరులను ఆకట్టుకుంది.




## మరుగుదొడ్లు నిర్వహణ బాగుండాలి

### మరుగుదొడ్లు పరిశీలించిన జీవీఎంసీ కమిషనర్




అనకాపల్లి రూరల్ మార్చి 24 ప్రభాతవార్త

ప్రజా మరుగుదొడ్లు నిర్వహణ సక్రమంగా ఉండాలని జీవీఎంసీ జోనల్ కమిషనర్ చక్రవర్తి సంబంధిత సిబ్బందికి ఆదేశించారు. మంగళవారం పట్నంలోని పలు ప్రాంతాల్లో ఉన్న ప్రజా మరుగుదొడ్లను సంబంధిత సిబ్బందితో ఆయన పరిశీలించారు. కొన్ని ప్రాంతాల్లో మరుగుదొడ్లు నిర్వహణ సక్రమంగా లేకపోవడంతో సిబ్బందిపై అసహనం వ్యక్తం చేశారు. సిబ్బందిని సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా మరుగుదొడ్లు నిత్యం పరిశుభ్రంగా ఉండాలని అందుకు అవసరమైన ఏర్పాట్లు చేస్తామన్నారు. త్వరలో స్వచ్ఛ సర్వేక్షన్ కార్యక్రమం జరుగుతుంది అని, ఈ నేపథ్యంలో ఎక్కడైనా సమస్యలు ఉంటే పరిష్కరించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామన్నారు.

## దావోస్ పర్యటనలో జగన్మోహన్ రెడ్డి సమక్షంలో స్టీల్ ప్లాంట్ ఒప్పందం

### మాజీ ఎమ్మెల్యే కంబాల జోగులు



ఎస్.రాయవరం మార్చి 24 ప్రభాత వార్త

నక్కపల్లి మండలంలో నిర్మాణం చేయనున్న స్టీల్ ప్లాంట్ అర్సెలాల్ మిట్టల్ సంస్థ వైసిపి ప్రభుత్వంలోని జగన్మోహన్ రెడ్డి సమక్షంలో దావోస్ పర్యటనలోని ఒప్పందం జరిగిందని మాజీ ఎమ్మెల్యే పార్టీ నియోజకవర్గ వైసిపి కన్వీనర్ కంబాల జోగులు అన్నారు. మంగళవారం అడ్డురోడ్డులో స్థానిక విలేకరులతో మాట్లాడుతూ... వైసీపీ ప్రభుత్వంలో చేసుకున్న ఒప్పందాన్ని తామే తెచ్చినట్లు బహిరంగ సభలోని చెప్పుకోవడం విడ్డూరంగా ఉందని అన్నారు. స్టీల్ ఫ్యాక్టరీ నిర్మాణానికి వ్యతిరేకం కాదని అయితే భూములు ఇచ్చిన రైతులు నిర్వాసితులకు చట్ట ప్రకారము న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. శంకుస్థాపన సభ వలన సామాన్య ప్రజలు ఇబ్బందులు పడ్డారని అన్నారు . మాజీమంత్రి మాజీ ఎంపీ గుడివాడ గుర్నాథరావు విగ్రహంపై ధ్వంసం చేయడంపై తీవ్రంగా ఖండిస్తున్నామని నేరం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేయడం జరిగింది. ఈ సమావేశంలో నియోజవర్గ వైసిపి పరిశీలకుడు దంతులూరి దిలీప్ కుమార్, వైసిపి సీనియర్ నాయకులు వీసం రామకృష్ణ ,చిక్కాల రామారావు, దత్తుడు రాజు ,వైసిపి మండల అధ్యక్షులు మధువర్మ ,సీరం నరసింహమూర్తి, వైసీపీ ఎంపీపీ అప్పన్న ,జెడ్పిటిసి కాసులమ్మ ,నియోజవర్గ వైసిపి యువజన అధ్యక్షుడు పోచిన నరేష్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## టిబి ముక్త భారత్‌లో వంద రోజులు కార్యాచరణ



గొలుగొండ మార్చి 24, ప్రభాతవార్త

దీర్ఘకాలిక వ్యాధిగా వ్యాప్తి చెందుతున్న టీబీ వ్యాధి నుండి ప్రతి ఒక్కరు దూరంగా ఉండాలని వైద్యాధికారి డాక్టర్ శ్యామ్ కుమార్ అన్నారు. జాతీయ టీబీ వ్యాధి నిర్మూలన దినోత్సవం సందర్భంగా గొలుగొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో టీబీముక్త భారత్ అభియాన్ కార్యక్రమం 100 రోజుల కార్యక్రమం ప్రచారాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా అవగాహన ర్యాలీ నిర్వహించి అనంతరం మాట్లాడుతూ టీబీ వ్యాధి ఒక దీర్ఘకాలిక రోగంగా మారకముందే సంబంధిత వైద్యాధికారులను సంప్రదించి తగిన వైద్యం ఉచితంగా పొందాలన్నారు. ఇందుకు అవసరమయ్యే అన్ని వైద్య పరీక్షలు ప్రభుత్వమే అందిస్తుందని అటువంటి లక్షణాలు కలిగి ఉంటే తక్షణమే వైద్యున్ని సంప్రదించాలన్నారు. టీబీ వ్యాధి సోకితే దీర్ఘకాలిక దగ్గు తో పాటు మరిన్ని లక్షణాలు సూచికగా భావించాలన్నారు. ఈ వంద రోజులు ప్రణాళికలో ప్రతి గ్రామంలో టీబీ వ్యాధి పై అవగాహన కలిగించి ఉచితంగా వైద్య పరీక్షలు కూడా నిర్వహిస్తామన్నారు. అటువంటి అనుమానం కలిగిన దగ్గు రెండు వారాలకు మించి వస్తున్న ఆరోగ్య కేంద్రాలను సంప్రదించాలన్నారు. ప్రస్తుతం ఈ వ్యాధి పట్ల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని పొగాకు వాడకం తగ్గించి జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యశాఖ సిబ్బంది, సహాయ సిబ్బంది, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## అనకాపల్లిలో సాంస్కృతిక సంబరాలు..

### 8వ రోజూ అత్యంత ఉత్సాహ భరితంగా ఎన్టీఆర్ మైదానంలో కలల జాతర

అనకాపల్లి, మార్చి 24, ప్రభాతవార్త



ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం రాష్ట్ర మహోత్సవాలు అనకాపల్లి జిల్లాలో 8వ రాజు గా మంగళవారం రాత్రి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ ఆధ్వర్యంలో జనసేన పార్టీ భీమరశెట్టి రామ్‌కి పర్యవేక్షణలో ఎన్టీఆర్ మైదానంలో ఘనంగా కొనసాగుతున్నాయి. ఈ మహోత్సవంలో భాగంగా మల్కాపురం వారిచే నీలాతి వెంకట గుణవతి వాసు దేవ అన్నమయ్య సంకీర్తన సంస్థాన్ కోలాటం ఎన్టీఆర్ మైదానానికి విచ్చేసిన ప్రజలను ఆకట్టుకోగా మద్దల సుజాత వారిచే శివ కేశవుల కోలాట అన్నమయ్య సంస్థ అక్కడ విచ్చేసిన ప్రజల్ని మంత్రముగ్ధుల్ని చేసింది అంతేకాక గాజువాక వారిచే నిర్వహించిన మ్యూజికల్ డాన్స్ అకాడమీ నృత్యాలు ఎన్టీఆర్ మైదానానికి ప్రత్యక్ష ఆకర్షణగా నిలిచాయి. ఈ సంస్కృతి కార్యక్రమాలకు ముఖ్య అతిథులుగా పి వి మూర్తి ,ఎస్.సూర్యనారాయణ, దాడి వాసు ,బుద్ధ చీరంజీవి, మళ్ల సురేష్, కోన దుర్గ ,దొడ్డి సూరిబాబు, ఆడారి నారాయణ, శంకర్ల పద్మలత పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కళాకారులకు ప్రశంస పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ పీలా నాగ శీను, ఈవో శ్రీధర్, ధర్మకర్తల మండల సభ్యులు, శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం మాజీ చైర్మన్ లు తిమ్మ పాత్రుని చక్రవర్తి, సకల గోవింద్, గండేపల్లి మురళి, రాష్ట్ర గవర కార్పొరేషన్ డైరెక్టర్ విల్లూరి హరికృష్ణ పాల్గొన్నారు.

## కాగిత గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు



(నక్కపల్లి, ప్రభాతవార్త

మండలంలో కాగిత గ్రామ పంచాయతీలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినట్లు గ్రామ సర్పంచ్ పోతంశెట్టి రాజేష్ తెలిపారు. మంగళ వారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ జాతీయ రహదారిని ఆనుకొని కాగిత గ్రామం ఉండడం వల్ల గ్రామంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు, దొంగతనాలు జరగకుండా అరికట్టేందుకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సంకల్పించా న్నారు. గ్రామానికి ప్రధాన కూడలిలో జాతీయ రహదారిలో ఉన్న ఆంజనేయ స్వామి గుడి వద్ద, ఎస్సీ కాలనీ రోడ్డు, రాజీవ్ పల్లెబాట రోడ్డులో సూర్యనారాయణమూర్తి గుడి వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు. గతంలో పలుమార్లు గ్రామాల్లో ఉన్న ఆలయాల్లో చోరీలు జరిగిన సంఘటనలు ఉన్నాయన్నారు. అంతేకాకుండా గ్రామాన్ని ఆనుకుని జాతీయ రహదారితో పాటు స్టీల్ ప్లాంట్ రోడ్ లో నిత్యం పలు వాహనాలు రాకపోకలు సాగిస్తున్నందున గ్రామ భద్రతను దృష్టిలో ఉంచుకుని సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. సర్పంచ్ రాజేష్‌ను గ్రామస్తులు పలువురు అభినందించారు.

## హోంమంత్రి అనితమ్మకు పుట్టినరోజు శుభాకాంక్షలు చెప్పిన పోలీస్ అధికారులు

నక్కపల్లి, ప్రభాతవార్త



రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత పుట్టినరోజు సందర్భంగా అనకాపల్లి జిల్లా అడిషనల్ ఎస్పీ మోహన్, ఇంటిలిజెంట్ ఎస్పీ మోహన్ రావు లు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. వారితో పాటు శుభాకాంక్షలు తెలిపిన వారిలో సిఐలు జూరెడ్డి మురళి, అప్పన్న, ఎల్ .రామకృష్ణ, ఎస్సైలు సన్నిబాబు, సాకేటి ప్రసాద్, కానిస్టేబుల్ కిరణ్ తదితరులు ఉన్నారు.

## రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనితను సత్కరించిన మత్స్యకారులు





నక్కపల్లి, ప్రభాతవార్త

రాష్ట్ర హోం విపత్తుల నిర్వహణ శాఖ మంత్రివర్యులు వంగలపూడి అనిత పుట్టినరోజు సందర్భంగా మండలంలోని రాజయ్య పేటకు చెందిన మత్స్యకారు నాయకులు మర్యాదపూర్వకంగా క్యాంప్ కార్యాలయం వద్ద కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మాజీ సర్పంచ్ పిక్కి శ్రీనివాసరావు పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు గంగరాజు ల ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. వారితోపాటు శుభాకాంక్షలు తెలిపిన వారు పిక్కి కోదండరావ్ ,సత్తయ్య, సిరిపల్లి అప్పలరాజు, వాసుపల్లి శివాజీ ,రాము లు ఉన్నారు. ఇది ఇలా ఉండగా నక్కపల్లి మండలానికి చెందిన రేషన్ డీలర్స్ అసోసియేషన్ నాయకత్వం మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఎస్‌డిటిసి గణపతి రావు, యూనియన్ నాయకులు ఈశ్వరరావు, విష్ణు తదితరులు ఉన్నారు.

## నిర్వాసితుల సమస్యలపై స్పందించలేదు: సిపిఎం

(నక్కపల్లి రూరల్ ,ప్రభాతవార్త)



నిర్వాసితుల సమస్యలు పరిష్కారం పై ప్రకటన చేయకపోవడం అన్యాయం అని సిపిఎం నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం నక్కపల్లి మండలం ఆర్సెలార్ మిట్టల్ నిప్పాన్ స్టీల్ ప్లాంట్‌కు భూమి కార్యక్రమంలో పాల్గొన్న ఆర్సెలార్ మిట్టల్ నిప్పాన్ స్టీల్ ప్లాంట్ భూమి పూజ కార్యక్రమం లో రాష్ట్ర ముఖ్యమంత్రి, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఆర్సెలార్ మిట్టల్ ప్లాంట్ ఏర్పాటు కు భూములు, ఇళ్ళు కోల్పోయి, సర్వం త్యాగం చేసిన నిర్వాసితుల సమస్య లు స్పష్ట మైన ప్రకటన చేయకపోవడం అన్యాయాని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం. అప్పలరాజు, సిపిఎం మండలం కార్యదర్శి ఎం. రాజేష్ డిమాండ్ చేశారు. ప్రైవేట్ కార్పొరేట్ స్టీల్ ప్లాంట్ కు లక్షలు కోట్లు రూపాయిలు రాయితీలు ఇస్తున్న ప్రభుత్వం నిర్వాసితులను ఆదుకోవడం లో పూర్తిగా విఫలం చెందిందని తెలిపారు. మిట్టల్ ప్రైవేట్ స్టీల్ ప్లాంట్ పెట్టే మొదటి విడత ఎనభైవేల కోట్లు పెట్టుబడులలో రాష్ట్ర ప్రభుత్వం నలభై వేల కోట్లు రూపాయలు ప్రభుత్వం రాయితీ ఇస్తుందని, 2200 ఎకరాలు భూములు కు స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజులు మినహాయింపు ఇచ్చారని, పదిహేను సంవత్సరాల పాటు జీఎస్టీ మినహాయింపు,పదిహేను సంవత్సరాలు పాటు విద్యుత్ యూనిట్ ఒక్క రూపాయికే రాయితీ ఇస్తున్నారు, అంతే కాకుండా కంపెనీ కి కావలసిన నీరు లో ఒక కలోలీటర్ కేవలం యాభై పైసలకే పది సంవత్సరాలు పాటు నీరుఅందిస్తున్నారు. అంతే కాకుండా ఎకరా కోటి రూపాయలు విలువ చేసే భూమి కేవలం యాభై ఒక లక్ష రూపాయలకే ఇచ్చారు. ఈ విధంగా ప్రైవేట్ స్టీల్ ప్లాంట్ కు లక్షల కోట్లు రూపాయలు రాయితీలు ఇస్తున్న ప్రభుత్వం సర్వం త్యాగం చేస్తున్న నిర్వాసితులను ఎందుకు ఆదుకోవడం లేదని ప్రశ్నించారు. నిర్వాసితులకు ఆర్ కార్డు లు ఇవ్వాలని,నిర్వాసితులకు, స్థానికులకు డబై ఐదు శాతం ఉద్యోగాలు ఇవ్వాలని, అర్హత కలిగి ఆర్ అండ్ ఆర్ లిస్ట్ లో పేర్లు లేక ప్యాకేజీ రాని వారికి వెంటనే ప్యాకేజీ చెల్లించాలని, ప్రస్తుతం చెల్లించిన ప్యాకేజీ ఎనిమిది లక్షల తొంబై ఎనిమిది వేల రూపాయలు తో నిర్వాసితులు ఇల్లు నిర్మించుకోవడం సాధ్యం కాదు కాబట్టి నిర్వాసితులు కోరుతున్న విధంగా పెరిగిన నిర్మాణ సామాగ్రి ధరలకు అనుగుణంగా ప్యాకేజీ ఇరవై ఐదు లక్షలు పెంచి కూటమి ప్రభుత్వం తమ నిజాయితీ నిరూపించుకోవాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో యు. దుర్గ,ఎస్. మణిరాజు, ఆర్. హైమ, పి.కళావతి, ఎం.శివమ్మ, ఎం.గౌతమి, ఎస్.నాగదుర్గ పాల్గొన్నారు.

## కేంద్రమంత్రి భూపతి రాజును కలిసిన పాకలపాటి

(పాయకరావుపేట, ప్రభాతవార్త)



కేంద్ర గనుల శాఖ సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస్ వర్మ రాష్ట్ర కిషన్ మోర్చా ప్రధాన కార్యదర్శి పాకలపాటి రవి వర్మ మర్యాదపూర్వకంగా సోమవారం రాత్రి కలిశారు. నక్కపల్లి స్టీల్ ప్లాంట్ భూమి పూజ కార్యక్రమం కొద్దిసేపు పాయకరావుపేటలో ఉన్న సుధా డెవలపర్స్ అతిథిగృహంలో ఆగారు. ఆ సందర్భంగా ఆయన సుధా డెవలపర్స్ డైరెక్టర్స్ ఇందుకూరి రవిరాజు, సుధా రాజులు కలిశారు. ఈ సందర్భంగా పలు విషయాలు మాట్లాడారు.

## కార్యకర్తల్లో సందడే.. సందడి

నక్కపల్లి, ప్రభాతవార్త



రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత పుట్టిన రోజు సందర్భంగా పాయ కరావుపేట నియోజక వర్గం కార్యకర్తలు సందడే సందడి కనిపించింది. సోమ వారం అర్ధరాత్రి మొదలుకొని మంగళ వారం మధ్యాహ్నం వరకు అటు నాయ కులు ఇటు అధికారులు కార్యకర్తలు మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చి శుభాకాంక్షలు తెలిపారు. నక్కపల్లి హైవే నుంచి మంత్రి క్యాంప్ కార్యాలయం వరకు పాయకరావుపేట నియోజకవర్గం టిడిపి కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్ నాయకత్వంలో భారీ కటౌట్లలను ఏర్పాటు చేశారు. కోటవురట్ల మండలంలో జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి లాలం కాసినాయుడు నాయకత్వం లో పలు కార్యక్రమాలు నిర్వహించారు. మండలంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాయకరావుపేట నియోజకవర్గంలో ఉన్న నా కుటుంబ సభ్యులు మధ్య ఇటువంటి పుట్టినరోజు వేడుకలు జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉంది అంటూ ఆనందం వ్యక్తం చేశారు. కూటమి నాయకులు పోలునాటి నానాజీ కోసూరు శ్రీనివాసరావు, పాకలపాటి రవివర్మ, సుధా డెవలపర్స్ డైరెక్టర్లు ఇందుకూరి రవివర్మ, సుధావర్మ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందడి కార్యక్రమాల్లో పార్టీ మండల శాఖ అధ్యక్షులు గింజల లక్ష్మణరావు, అమలకంటి అబద్ధం, చించెలుపు పద్దు, కొప్పిశెట్టి బుజ్జి, గోసల శ్రీకాంత్, గుర్రం రామకృష్ణ ,కురం దాసు నూకరాజు, అయినంపూడి అప్పలరాజు, వైబోయిన వెంకటరమణ ఉన్నారు.

## లైసెన్సులులేని వాహనదారులకు కఠినచర్యలు: జీ.కే వీధి సీఐ సుధాకర్

గూడెం కొత్తవీధి,మార్చి 24,ప్రభాతవార్త



మండలంలోని నిరంతర పోలీసు వాహనాల తనిఖీలలో భాగంగా వాహనదారులకు (ఎల్ఎల్ ఆర్), డ్రైవింగ్ లైసెన్స్,హెల్మెట్ లేని వారిపై ఫైన్లు వేయటం జరుగుతుందని,ఏ పత్రాలు లేని వాహనాదారులకు తక్షణమే ఎల్ఎల్ఆర్లు, ఆన్లైన్ ద్వారా చలణాలు నమోదు చేస్తున్నామని, మండ లంలో తరచు ప్రమాదాల జరుగుతున్న వాహన దారులు వారి తల్లిదండ్రులు పిల్లల పట్ల జాగ్రత్తలు తీసుకోవడం లేదని పలువురి వాహనదారులకు కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నామని, దీంట్లో భాగంగానే వాహనదారులకు తక్షణ చర్యలు చేపడుతున్నామని గూడెం కొత్త వీధి సీఐ సుధాకర్ తెలిపారు.

## క్షయ రహిత సమాజం కోసం సమష్టిగా కృషి..భారీ అవగాహన ర్యాలీ

పాడేరు,మార్చి24,ప్రభాతవార్త



జిల్లాను క్షయ రహిత సమాజం కోసం సమష్టిగా కృషి చేద్దా మని,జిల్లా యంత్రాంగం పిలుపు. అల్లూరి జిల్లాను క్షయ రహిత జిల్లాగా మార్చేందుకు ప్రతి ఒక్కరూ సమష్టిగా కృషి చేయాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి, జిల్లా టీబీ నియంత్రణ అధికారి డా.డి.కృష్ణమూర్తి నాయక్ పిలుపు నిచ్చారు. మంగళవారం 'ప్రపంచ క్షయవ్యాధి దినోత్సవం' సందర్భంగా జిల్లా కేంద్రమైన పాడేరు అంబేద్కర్ సర్కిల్లో బ్రిడ్జ్ నిర్వహించి అక్కడ నుండి ఐటీడీఏ కార్యాలయ ప్రాంగణము వరకు భారీ అవగాహన ర్యాలీ కార్యక్రమాలు నిర్వహించారు. పాడేరు అంబేద్కర్ కూడలి నుండి ఐ.టి.డి.ఏ కార్యాలయం ప్రాంగణం వరకు వైద్య సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలతో క్షయవేదిపై నినాదాలు తెలుపుతూ భారీ అవగాహన ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ అనంతరం ఐ.టి.డి.ఏ సమావేశ మందిరంలో నిర్వహించిన క్షయ నివారణ అవగాహన సదస్సుకు ఐ.టి.డి.ఏ ప్రాజెక్టు అధికారి పాల్గొని, ఇన్చార్జి జాయింట్ కలెక్టర్ తిరుమాని శ్రీపూజ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'టీబీ ముక్త భారత్' 100 రోజుల ప్రత్యేక ప్రచార కార్యక్రమం నేటి నుండి జిల్లావ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు అమలు చేయబడుతుందని తెలిపారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి, జిల్లా లేప్రోసి, ఎయిడ్స్, టిబి నియంత్రణ అధికారి డాక్టర్ కృష్ణమూర్తి నాయక్ మాట్లాడుతూ, జిల్లాలో సీబీనాట్, ట్రూనాట్ వంటి అత్యాధునిక పరీక్షల ద్వారా వేగంగా వ్యాధి నిర్ధారణ చేస్తున్నామన్నారు. ఐ.టి.డి.ఏ ప్రాజెక్టు అధికారి,జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి చేతులు మీదుగా జ్ఞాపికలు, ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐ.టి.డి.ఏ ప్రాజెక్టు అధికారి తిరుమని శ్రీపూజ, పీజీహెచ్ సుపరిండెంట్ డాక్టర్ ఎర్రయ్య, మెడికల్ కాలేజీ హెచ్.ఓ.డి డాక్టర్ సంధ్యారాణి, అసిస్టెంట్ ప్రొఫెసర్లు డాక్టర్ సౌమ్య పల్లవి, డాక్టర్ వివేక వారధిని, డాక్టర్ ధనలత, డాక్టర్ హైమవతి, డాక్టర్ రమ్యశ్రీ, వైద్యాధికారులు డాక్టర్ సాయిశ్రీ, డాక్టర్ నారాయణరావు, డాక్టర్ హరిత, డిప్యూటీ డెమో పి. సింహాచలం, అప్పలమ్మ, మినుములూరు పి.హెచ్.సి వైద్య సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జలగలగెడ్డ గ్రామానికి వెంటనే రహదారి నిర్మించండి..ఐటిడిఎ పి.ఓ.శ్రీపూజకు వినతి

పాడేరు,మార్చి24, ప్రభాతవార్త



అల్లూరి జిల్లా చింతపల్లి మండలం లంబసింగి పంచాయతీ పరిధిలోని జలగలగెడ్డ గ్రామ ప్రజలు తమ గ్రామానికి సంబంధించిన రహదారి సమస్య మరియు గిరిజనులపై గిరిజనేతరులు జరిపిన దాడి ఘటనపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తూ మంగళవారం పాడేరు ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారి తిరుమాని శ్రీపూజకి ప్రజా సంఘాల నాయకులతో కలిసి వినతిపత్రం సమర్పించారు. జలగలగెడ్డ గ్రామానికి సరైన రహదారి లేక ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని, ఈ విషయాన్ని ప్రభుత్వ అధికారులకు అనేక సార్లు తెలియజేసినప్పటికీ సమస్య పరిష్కారం కాలేదని గ్రామస్తులు పీఓ తెలిపారు. ఇటీవల రూ.90 లక్షల వ్యయంతో రహదారి మంజూరు అయినప్పటికీ స్థానిక కొర్రబయలు మధ్యం మాఫియా అడ్డుపడుతూ రహదారి నిర్మాణం జరగకుండా చేస్తున్నారని వారు పీఓ తెలిపారు. ఈ నెల 3వ తేదీన ఆదివాసీలపై భౌతిక దాడులు చేసి తీవ్రంగా గాయపరి చారని ఆరోపించారు. జలగలగెడ్డ ఆదివాసులపై దాడి చేసిన గిరిజనేతరులు గూడూరు కిషోర్, గోర్రాపు వెంకట, అరుణ్ కుమార్ తదితరులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం ప్రకారం ఐ పి సి 307, బిఎన్ఎస్ 109 సెక్షన్ల కింద కేసు నమోదు చేసి వెంటనే అరెస్ట్ చేయాలని గ్రామస్తులు పీఓను డిమాండ్ చేశారు. పై డిమాండ్లను పరిశీలించిన ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారి తిరుమణి శ్రీపూజ సానుకూలంగా స్పందించి రహదారి నిర్మాణం త్వరలో చేపడతామని, బాధితులకు న్యాయం చేస్తామని, ఎవరూ అధైర్యపడవద్దని పీఓ హామీ ఇచ్చారు. తమ డిమాండ్లు వెంటనే పరిష్కరించకపోతే ప్రజా సంఘాలతో కలిసి ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేస్తామని జలగలగెడ్డ గ్రామస్తులు హెచ్చరించారు. డివిస్‌ఓ రాష్ట్ర అధ్యక్షుడు నన్ని జాన్,డి ఎల్.ఓ జిల్లా అధ్యక్షులు కిముదు కొత్తయ్య, బిసివైపి పార్టీ అల్లూరి ల్లా అధ్యక్షుడు రాజన్, డిఎల్ఓ రాష్ట్ర ఉపాధ్యక్షుడు భీముడు, ఎస్.భాస్కరావు, పాంగి చిట్టిబాబు, మల్లేష్, శోభన్, రాంప్రసాద్, జలగలగెడ్డ గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఉత్తమ సేవలకు ప్రశంసలు

గూడెం కొత్తవీధి మార్చి 24 (ప్రభాతవార్త)



ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం పురస్కరించుకుని విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందించినందుకు గాను పలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రలా ఉద్యోగులకు పాడేరు ఐ.టి.డి.ఏ. ప్రాజెక్టు అధికారి తిరుమణి శ్రీ పూజ, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.డి.క్రిష్ణ మూర్తి నాయక్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అందుకున్నారు. ఇటీవల క్షయ వ్యాధి నివారణకు ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమం రూపొందించింది ఇందులో భాగంగా జీ.కె.వీధి మండలంలోని సీలేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ల్యాబ్ టెక్నీషియన్‌గా పనిచేస్తున్న వంజరి శివ, గూడెం కొత్తవీధి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పని చేస్తున్న వైద్య సిబ్బంది ఫార్మసీ ఆఫీసర్ అరుణ, మడపల. సత్యనారాయణ (హెల్త్ అసిస్టెంట్), దుచ్చురి.దేవి (ఏ.యన్.యమ్), ఆశా కార్యకర్త జ్యోతిల సేవలను గుర్తించిన వైద్య శాఖ ఉన్నత అధికారులు ఈ కార్యక్రమనికి ఎంపిక చేయడం జరిగినది. ఈ మేరకు 24-03-2026- మంగళవారం జిల్లా కేంద్రమైన పాడేరు (ఐ.టి.డి.ఎ)లో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో పై ఉద్యోగులు ప్రశంస పత్రాలు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## అమ్మవారి భక్తులకు అన్న సమారాధన

పాడేరు,మార్చి24,ప్రభాతవార్త:



పాడేరు గిరిజన ఆరోగ్య దైవం కోరికలు తీర్చే కొంగు బంగారం పాడేరు శ్రీ శ్రీ మోదకొండమ్మ వారి సన్నిధిలో ఆలయ కమిటీ చైర్మన్ పాడేరు ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వర రాజు ఆదేశాల మేరకు మంగళవారం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. సుదీర్ఘ ప్రాంతాల నుంచి భక్తులు పాల్గొని అన్న సమారాధన కార్యక్రమంలో పాల్గొన్నారు. మాజీ జెడ్పిటిసి రొబ్బా ఉషారాణి,ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి కిల్లు కోటి బాబు నాయుడు, ఆలయ కమిటీ సభ్యులు బోనంగి వెంకటరమణ, కిల్లు చంద్రమోహన్ కుమార్, ధన్నేటి పలాస రాము, బి.హరిబాబు,సతీష్,కూర రాము,కురుస లక్ష్మయ్య, లకే రత్నబాయి, పలాసి రమణమ్మ, గూడెపు సూర్య ప్రకాష్, జంపరంగీ సత్తిబాబు, మోద స్వరూప, ఉత్సవ కమిటీ ప్రధాన కార్యదర్శి కూడా సురేష్ కుమార్, సుండుపుట్టు శ్రీరామనవమి కమిటీ సభ్యులు దన్నేటి పలాసి సురేష్ కుమార్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## గంజాయి రహిత జిల్లాగా తీర్చిదిద్దుదాం

### జిల్లా అధికారులతో సమావేశంలో జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్

పాడేరు,మార్చి24,ప్రభాతవార్త



జిల్లాలో గంజాయి వినియోగం, రవాణాపై ఉక్కుపాదం మోపడంతో పాటు, క్షేత్రస్థాయిలో ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఉదయం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అంకర్డ్ పై జిల్లా అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ మాట్లాడుతూ గ్రామాల్లో అవగాహన సదస్సులు, జిల్లాలోని ప్రతి గ్రామంలోనూ, మండలంలో ముఖ్యంగా గంజాయి ప్రభావం ఉన్న ప్రాంతాల్లోని అవగాహన సదస్సులు ఏర్పాటు చేసి గంజాయి రహితులను గుర్తించి, వారికి కావలిసిన వైద్య సహకారం, అవగాహన కల్పించి గ్రామాలలో గంజాయి వినియోగంపై విస్తృత అవగాహన సదస్సులు నిర్వహించాలి. గంజాయి వల్ల కలిగే అనర్థాలను ప్రజలకు వివరించాలి. వైద్య శాఖ గంజాయి బారిన పడిన వారిని గుర్తించి, వారికి అవసరమైన కౌన్సెలింగ్ మరియు వైద్య సహాయం అందించడంలో ఆరోగ్య శాఖ అధికారులు చురుకైన పాత్ర పోషించాలని అన్నారు. ప్రత్యామ్నాయ ఉపాధికై గంజాయికి బానిసలైన వారిని కేవలం మందలించడం మాత్రమే కాకుండా, వారిలో మార్పు తెచ్చి సమాజంలో గౌరవప్రదంగా బతికేందుకు తగిన ప్రత్యామ్నాయ ఉపాధి అవకాశాలను కల్పించాలి. రైతులకు గంజాయి పంటకు ప్రత్యమ్నయంగా సులభతరమైన దిగుబడినిచ్చే ఉజ్జన వన పంటల వైపు ప్రోత్సహించాలి.దీని కోసం వివిధ ప్రభుత్వ పథకాలను అనుసంధానం చేయాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. గంజాయి సాగు లేదా విక్రయాలకు పాల్పడే వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీసు మరియు ఎక్సైజ్ శాఖలకు సూచించారు. గ్రామస్థాయిలో ఇలాంటి విషయాలను ఆశ వర్కర్లు, ఏఎన్ఎం లు, గ్రామ సర్పంచులు గ్రామంలో జరుగుతున్న కార్యక్రమాలపై దృష్టి పెట్టి వారిని గమనించాలన్నారు. చదువుకొని ఖాళీగా ఉన్న విద్యార్థులకు వారికి వృత్తి కోర్సులలో నైపుణ్యత కలిగిస్తే వారు ఇలాంటి చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి ఎస్ బి ఎస్ నందు,డిఎల్పిఓ పి ఎస్ కుమార్, పిడి డ్వామా విద్యసాగర్, పిడి డిఆర్డిఏ వి మురళి, డీఈఓ కృష్ణారావు, డిడి ట్రైబల్ వెల్ఫేర్ పీబి కె.పరిమిల, ఎల్‌డిఎం మాతు నాయుడు, వైద్య శాఖ,ఎక్సైజ్, పోలీస్,జిల్లా ఉన్నతాధికారులు, వివిధ శాఖల ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఓటీపీ రాక గగ్గోలు పెడుతున్న గ్యాస్ వినియోగదారులు

### గ్యాస్ ఏజెన్సీ చుట్టూ తిరుగుతున్న మహిళలు -గ్యాస్ బుక్ చేసి 47 రోజులైనా రాని ఓటీపీ -కూటమి ప్రభుత్వం గ్యాస్ సిలెండర్లు కొరత లేదని చెబుతున్నా..క్షేత్ర స్థాయిలో సరఫరా కానీ వైనం

పాడేరు,మార్చి24,ప్రభాతవార్త:



పశ్చిమాసియా దేశాల్లో జరుగుతున్న యుద్ధాలు కారణంగా భారతదేశంలో వంట గ్యాస్ కొరత ఏర్పడుతూ వస్తూ ఉంది.ఈ యుద్ధ ప్రభావంతో వంట గ్యాస్ సిలిండర్లు కొరత దేశంలో ఏర్పడుతూ వస్తూ ఉంది.ఈ వంట గ్యాస్ కొరత కారణంగా సామాన్య ప్రజల తీవ్ర ప్రభావం చూపుతూ ఉంది.సాక్షాత్తు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,సంబంధిత శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ సైతం వంట గ్యాస్ కొరత రాకుండా చర్యలు తీసుకుంటున్నామని అలాగే వంట గ్యాస్ బుకింగ్ వినియోగదారుడు చేసిన ఇరవై ఒక్క రోజుల్లో గ్యాస్ సిలెండర్ వినియోగదారుడికి సరఫరా అవుతుందని స్పష్టం చేస్తూ ప్రజలకు హామీ ఇస్తూ ఆ దిశగా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటూ ఉంది. అయితే కూటమి ప్రభుత్వం చెబుతుతున్న మాటలకు క్షేత్ర స్థాయిలో వంట గ్యాస్ సరఫరా మాత్రం అలా జరగటం లేదు.ఉదాహరణకు అల్లూరి సీతారామరాజు జిల్లా కేంద్రం పాడేరు ఐటిడిఎ పరిధిలో నిర్వాహణలో ఉన్న ఇండాన్ గ్యాస్ ఏజెన్సీలో వినియోగదారులకు సకాలంలో గ్యాస్ సరఫరా కాకపోవడంతో నానా ఇబ్బందులకు గురవుతున్నారు. పాడేరు పట్టణంలో వంట గ్యాస్ కోసం వినియోగదారుడు గ్యాస్ బుక్ చేసినా ప్రభుత్వం ప్రకటించిన మాదిరిగా గ్యాస్ సిలిండర్లు ప్రజలకు సరఫరా కావటం లేదు.ఒక మహిళ వంట గ్యాస్ సిలెండర్ నిమిత్తం 47 రోజుల క్రితం గ్యాస్ బుకింగ్ చేసారు. అయితే ఆ మహిళకు కొంతమందికి వన్ టైమ్ పాస్ వర్డు (ఓటీపీ) ఇన్నిరోజులు అవుతున్నా రాలేదంటూ గగ్గోలు పెడుతున్నారు.దీంతో కొంత మంది వినియోగదారులు ఐటిడిఎ గ్యాస్ ఏజెన్సీని సంప్రదించగా స్టాక్ ఉంది..కానీ ఓటిపి మీ సెల్ ఫోన్ కు వస్తేనే సరఫరా చేయడం జరుగుతుందని గ్యాస్ ఏజెన్సీ అధికారులు స్పష్టం చేసారు. దీనిపై ప్రభాతవార్త ఐటిడిఎ గ్యాస్ ఏజెన్సీ మేనేజర్ వద్ద ప్రస్తావించగా ఆన్ లైన్ లో బుక్ చేసినా ఓటీపీ ఆలస్యంగా రావడంతో ఈ సమస్యలు వస్తున్నాయని ఓటీపీ వస్తేనే వంట గ్యాస్ సిలెండర్ సరఫరా చేయడం జరుగుతుందని విశాఖలో ఓటీపీ పంపించడంలో ఆలస్యం కావడంతో గ్యాస్ వినియోగదారులు సిలెండర్లు సరఫరా ఆలస్యం అవుతున్నాయని ఆయన స్పష్టం చేసారు.అధికారులు ఈ విధంగా చెప్పటం తో సెల్ ఫోన్లకు ఓటీపీ ఎప్పుడూ వస్తుందా అంటూ వంట గ్యాస్ వినియోగదారులు నిరీక్షిస్తున్నారు.గ్యాస్ గొడౌడన్లు ల్లో సిలిండర్లు నిల్వ ఉన్న ఓటీపీ సకాలంలో వినియోగదారులకు రాకపోవడంతో ఇంట్లో గ్యాస్ సిలెండర్ అయిపోవడంతో బయట మార్కెట్ లో రెట్టింపు ధరకు లభ్యం అవుతున్నా గ్యాస్ సిలెండర్ అధిక ధరలు కొనుగోలు చేయలేక మహిళలు గగ్గోలు పెడుతున్నారు. కూటమి ప్రభుత్వం,సంబంధిత అధికారులు స్పందించి వంట గ్యాస్ బుక్ చేసిన సకాలంలో గ్యాస్ సిలెండర్లు వినియోగదారులకు సరఫరా అయ్యేలా చర్యలు తీసుకోవాలని..అలాగే వినియోగదారులు బుక్ చేసిన రోజు నుంచి ప్రభుత్వ నిబంధనలు ప్రకారం గ్యాస్ సిలెండర్ వినియోగదారులకు సరఫరా చేసేవిధంగా ఓటీపీ పంపించి మహిళలు ఎదుర్కొంటున్న గ్యాస్ సిలిండర్ల కష్టాలను తీర్చాలని గృహిణులు కోరుతున్నారు.





## జిల్లా మారుమూల గ్రామాలకు రోడ్డు కనెక్టివిటీ పనులను పూర్తి చేయాలి: కలెక్టర్ దినేష్ కుమార్

పాడేరు,మార్చి24,ప్రభాతవార్త



జిల్లాలోని నక్సల్స్ ప్రభావిత మారుమూల ప్రాంతాల్లో రవాణా సౌకర్యాలను మెరుగుపరిచేందుకు ప్రభుత్వం మంజూరు చేసిన రోడ్డు పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ జిల్లా ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. బుధవారం ఉదయం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్ నుండి జిల్లాలో ట్రైబల్ వెల్ఫేర్, ప్రాజెక్ట్ ఇంప్లిమెంటేషన్ యూనిట్ ఇంజనీరింగ్ విభాగం అధికారులు సిబ్బంది, కాంట్రాక్టర్లతో జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ అమిత్ బర్దార్,కలెక్టర్ కలిసి. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అనుమతి పొందిన 30 పనులకు గాను వివరాలను అడిగి తెలుసుకున్నారు. అందుకు సంబంధించిన రోడ్డు పనులను 22 వర్కులు అనుమతి పొందగా అందులో 10 రోడ్లు పూర్తయినవని, 10 పనులు రిజర్వ్ ఫారెస్ట్ అనుమతులు కోసం ఉన్నవని, 7 పనులు ప్రోగ్రెస్‌లో ఉన్నవని, 3 పనులు అనుమతులకు పంపియుమని, అందులో ఒకటి బ్రిడ్జి పనికి సంబంధించిందని పిఐయు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రవికుమార్ తెలియజేసారు. ట్రైబల్ వెల్ఫేర్ ఇంజనీరింగ్ పనులకు సంబంధించి పెదబయలు మండలం, జామిగూడ బ్రిడ్జి పనులు ప్రోగ్రెస్ లో ఉన్నవని అందుకు సంబంధించిన నిధులు సర్పోని ఎడల ఎన్ఆర్ఈజీఎస్ నిధుల ద్వారా అనుమతి తీసుకుని పనులు పూర్తి చేయాలన్నారు. డుంబ్రిగూడ మండలం, శీలం గొంది బ్రిడ్జి పనులకు టెండర్ పిలవలసి ఉందదని అరకు ఈ ఈ ట్రైబల్ వెల్ఫేర్ కె.వేణుగోపాల్ వివరించారు. పాడేరు పి ఐ యు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి రవి కుమార్, జీకే వీధి పిఐయు ఈ ఈ కళ్యాణ్ కుమార్, అరకు ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ కే వేణుగోపాల్, పాడేరు ట్రైబల్ వెల్ఫేర్ ఈఈ డేవిడ్ రాజు, జిల్లా పంచాయతీ రాజ్, ఆర్ అండ్ బి విభాగాల ఇంజనీరింగ్ అధికారులు, కాంట్రాక్టర్స్ జనార్దన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## గిరి బాలల భవిష్యత్‌కు బాసటగా కూటమి ప్రభుత్వం

గూడెం కొత్తవీధి, మార్చి 24,ప్రభాతవార్త



గిరిజన బాలల భవిష్యత్తుకు కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తుందని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు, జిసిసి మాజీ చైర్మన్ ఎంవివి ప్రసాద్ తెలిపారు. జీకేవీధి మండలంలోని దేవరపల్లి పంచాయతీ కొట్నపల్లి గ్రామంలో పాతశాల విద్యార్థిని విద్యార్థులకు విద్యాసామగ్రిని పిఎసిఎస్ జీకే విధి చైర్ పర్సన్ ముట్టడం నూకరాజుతో కలిసి మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం గిరిజన ప్రాంతంపై ప్రత్యేక దృష్టి సారించి సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతోందని తెలిపారు. ముఖ్యంగా పాతశాల విద్యను బలోపేతం చేయడంలో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ప్రత్యేక కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. పాతశాలల్లో ఏ సమస్య ఏర్పడిన ఆయన వెంటనే స్పందించి ఆ సమస్యను పరిష్కరిస్తున్నారని పేర్కొన్నారు. గిరిజన బాలల భవిష్యత్తుకు బాసటగా నిలుస్తున్నారని తెలిపారు. ప్రాథమిక విద్యను గిరిజన బాలలు అందిపుచ్చుకుని ఉన్నత చదువులు చదివేల తమ భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జికెవీధి మండలం టిడిపి ఆర్గనైజేషన్ సెక్రటరీ మొట్టడం వి వి ఎస్ ఎన్ ప్రసాద్, పాంగి కృష్ణ, మహిళలు కుమారి, హరిప్రియ, స్కూల్ మాష్టర్ వి రాజు కె.గణపతి పాల్గొన్నారు.

## దేరాల గ్రామంలో ఉచిత వైద్య శిబిరం

గూడెం కొత్తవీధి మార్చి 24, ప్రభాతవార్త



మండలంలోని దేరాల గ్రామంలో పిఠాపురాని కి చెందిన పెనుయేలు ప్రార్థన మందిర వ్యవస్థాపకులు ప్రేమ్ సాగర్ వారి ఆధ్వర్యంలో ఉచిత మెగా మెడికల్ క్యాంపు ఏర్పాటు చేశారు. గ్రామస్తులు మరియు పరిసర గ్రామాల ప్రజలు మెగా మెడికల్ క్యాంపు నందు పాల్గొని ఆరోగ్య పరీక్షలు సుమారు వందమందికి పైగా వైద్య పరీక్షలు చేసుకున్నారు.వైద్య పరీక్షలు చేసుకున్న వారికి ఉచితముగా మందులు పంపిణీ ఇంజక్షన్స్ ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు, ఎం.తమన్న దొర, వంతల రాజారావు, గేమిలి త్రినాథ్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కారం కోరుతూ యూటీఎఫ్ ఒక్కరోజు నిరాహార దీక్ష

అరకులోయ, మార్చి 24, ప్రభాతవార్త



పిఆర్‌సి కమిషన్ చైర్మన్‌ను వెంటనే నియమించాలని, 29 శాతం ఐఆర్ వెంటనే ప్రకటించాలని, బకాయి డిఏలను విడుదల చేయాలని, ఉద్యోగుల పెన్షనర్ల బకాయిలు చెల్లింపుకు రూట్ మ్యాప్ ప్రకటించాలని, హెల్త్ కార్డుల, మెడికల్ బిల్లుల సమస్యను తక్షణమే పరిష్కరించాలన్న తదితర డిమాండ్లను నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ మంగళవారం అరకలోయలో ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఒక్కరోజు నిరాహార దీక్ష, నియోజకవర్గం స్థాయి కార్యక్రమం జరిగింది. యూటిఎఫ్ అల్లూరి సీతారామరాజు జిల్లా అధ్యక్షులు కె రఘునాథ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొని ప్లే కార్డులు ప్రదర్శించి తమ సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు కే రఘునాథ్, ప్రధాన కార్యదర్శి వి మహేశ్వరరావు మాట్లాడుతూ ఉద్యోగులు, ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న పలు సమస్యల పరిష్కారము కోరుతూ యూటీఎఫ్ ఆధ్వర్యంలో ఒక్కరోజు నిరాహార దీక్ష కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. గత ప్రభుత్వ కాలంలో 11వ పిఆర్‌సి అమలతోపాటు, ఆర్థిక ప్రయోజనాలు అందించడంలో వ్యవహరించిన తీరు వలన రాష్ట్రవ్యాప్తంగా ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు ఆర్థికంగా తీవ్ర నష్టాలకు గురి కావాల్సి వచ్చిందని చెప్పారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం మారితే కష్టాలు తొలగుతాయని, కొత్త ప్రభుత్వం మాకు ఇచ్చిన హామీలు నెరవేరు స్తుందని ఆశించినట్లు తెలిపారు. అయితే ప్రస్తుత ప్రభుత్వం తమ సమస్యలను పరిష్కరించకపోవడంతో పరిస్థితి మళ్లీ మొదటికే వచ్చిందని అన్నారు. ప్రభుత్వం ఏర్పడి 20 నెలలు కావస్తున్నప్పటికీ ఇంతవరకు 12 వ పిఆర్‌సి కమిషనర్ ను నియమించలేదన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల సమస్యలు పరిష్కరించక పోవడంతో ఒక్కరోజు నిరాహార దీక్ష, ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించకపోతే భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు చేపట్టడానికి రాష్ట్ర కార్యవర్గం నిర్ణయించినట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా, మండల నాయకులు టి చిట్టిబాబు, కే రాంబాబు, ఏ లచ్చన్న, ఎస్ బాలకృష్ణ, కే రాజారావు, జే దేముడు, ఎస్ కన్నయ్య, పి దేములు, ఎల్ నారాయణ, ఎస్ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## గన్నెల పి హెచ్‌సిని సందర్శించిన ఎస్టి కమిషన్ సభ్యులు సాయిరాం

అరకులోయ, మార్చి 24, ప్రభాతవార్త



అరకులోయ మండలంలోని గన్నెల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యులు కిల్లో సాయిరాం సందర్శించారు. పి హెచ్ సి సందర్శన లో భాగంగా అక్కడ అందుతున్న ఆరోగ్య సేవలపై ఆరా తీశారు. అలాగే ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నెలకొన్న సమస్యలను పరిశీలించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యుడు సాయిరాం మాట్లాడుతూ ఆసుపత్రి లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి జరుపుతానని హామీ ఇచ్చారు. ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలు అందివ్వాలని వైద్యాధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పి హెచ్ సి వైద్యాధికారిని డాక్టర్ కమల కుమారి, డాక్టర్ కె నాయుడు,, నాయకులు వంతల పూర్ణ పూజారి లక్ష్మీపతి, బురిడీ భగవాన్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు పాడేరు జిల్లా ఆస్పత్రిలో జర్నలిస్ట్ హెల్త్ క్యాంప్

పాడేరు,మార్చి24,ప్రభాతవార్త

జిల్లా కలెక్టర్ దినేష్ కుమా ఆదేశాలు మేరకు ఈ నెల 25 వ తేదీ బుదవారం ఉదయం 10 గంటలకు పాడేరు ప్రభుత్వ జిల్లా ఆస్పత్రిలో ఉచిత జర్నలిస్ట్ హెల్త్ క్యాంప్ నిర్వహించనున్నామని పాడేరు జి జి హెచ్ సూపరిండెంట్ డా.కే.శ్రీనివాసరావు మంగళవారం పేర్కొన్నారు. కావున అల్లూరి సీతారామరాజు జిల్లా మీడియా ప్రతినిధులు అందరూ విధిగా హాజరై అందరూ హాజరై హెల్త్ చెకప్ చేయించుకోవాలని ఆయన కోరారు. వైద్య పరీక్షలు అనంతరం అవసరమైన మందులను ఉచితంగా అందజేయనున్నామని కావునా జర్నలిస్టు ప్రతినిధులు హాజరై ఈ హెల్త్ క్యాంప్ ను సద్వినియోగం చేసుకోవాలని డా.శ్రీనివాసరావు కోరారు. ఈ వైద్య శిబిరంలో అన్ని రకాలకు వ్యాధులకు సంబంధించిన వైద్య నిపుణులు పాల్గొని వైద్య పరీక్షలు నిర్వహించనున్నారని జీజీహెచ్ సూపరిండెంట్ డా.శ్రీనివాసరావు పేర్కొన్నారు.

25skl13:25skl13.qxd 24-03-2026 23:06 Page 1



## సరస్వతిదేవి విగ్రహావిష్కరణ



కంచిలి, మార్చి 24 ప్రభాతవార్త : మండలం బూరగాం ప్రాథమిక పాఠశాల ఆవరణలో సరస్వతి దేవి విగ్రహాన్ని మండల విద్యాశాఖ అధికా రి సప్పటి శివరాం ప్రసాద్ ఆవిష్కరించారు. ఈ విగ్రహంనకు సహకరిం చిన దాతలు శంభాన వాసుదేవరావు, కృష్ణవేణిను సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలో చదువులు తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించడం ఎంతో శుభ పరిణామమని అన్నారు. కార్యక్రమంలో చిట్టిబాబు, సర్పంచ్ బొడ్డ రాజేశ్వరి అప్పారావు, ప్రధానోపాధ్యాయులు కాంతారావు, గ్రామ పెద్దలు, నాయకులు, యువత పాల్గొన్నారు.

## రామమందిరంలో ప్రత్యేక పూజలు



కంచిలి, మార్చి 24 ప్రభాతవార్త: సోంపేట రైల్వే స్టేషన్ ఆవరణలో గల రామ మందిరంలో సీతారామ లక్ష్మణ ఆంజనేయ విగ్రహాలకు ప్రత్యేక పూజలు చేశారు. ముందుగా విగ్రహాలను రామ నామ సంకీర్తన చేస్తూ ఊరేగించి రామాలయంలో ప్రతిష్ఠ చేసేందుకు తీసుకువచ్చిన విగ్రహాలను నలుగురు దంపతులచే ప్రత్యేక పూజలు చేయించి యజ్ఞ కార్యక్రమాలు నిర్వహించారు. చుట్టుపక్కల ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో ప్రజలు, భక్తులు పాల్గొన్నారు. బుధవారం విగ్రహాలను ప్రతిష్ఠించి పూజ కార్యక్రమం నిర్వహించి పూజల్లో పాల్గొన్న భక్తులకు అన్నసంతర్పణ ఏర్పాటు చేస్తున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు.

## పశువులకు గాలికుంటు నివారణ టీకాలు తప్పనిసరి



కోటబొమ్మాళి, మార్చి 24 ప్రభాతవార్త: పాడిరైతులు పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు తప్పనిసరిగా వేయాలని మండల పశువైద్యాధికారులు డాక్టర్ లఖినేని కిరణ్ కుమార్, డాక్టర్ ప్రజ్ఞచైతన్య అన్నారు. జాతీయ గాలికుంటు వ్యాధి నివారణ కార్యక్రమంలో భాగంగా మంగళవారం కిష్టుపురం, దంత, గుంజిలోవ, గురువెళ్ళిపేట, కన్నేవలస, కమలనాభపురం, చిన్నసాన గ్రామాలలో 671 పశువులకు గాలికుంటు నివారణ టీకాలు వేయటం జరిగిందన్నారు. పశువైద్య సహాయకులు డి.శ్రీను, సిహెచ్ బాలమ్మ, బి.రాంబాబు, శివ, పి.రమణమూర్తి, రాంబాబు పాల్గొన్నారు.

## పంచ సూత్రాలకు అధిక ప్రాధాన్యం

**వ్యవసాయశాఖ సహాయ సంచాలకుడు రామారావు**



మెళియాపుట్టి, మార్చి 24 ప్రభాతవార్త: మెళియాపుట్టి మండలం ముక్తాపురం, మురికింటిభద్ర, సంతలక్ష్మీపురం, గోకర్ణపురం గ్రామాలలో రైతన్న మీకోసం కార్యక్రమంలో పలాస వ్యవసాయ సంచాలకులు ఎం.రామారావు పాల్గొన్నారు. పంచసూత్రాల అమలు దిశగా రైతన్న మీకోసం కార్యక్రమం జరుగుతుందని తెలియజేశారు. కార్యక్రమంలో రైతులతో ముందుగా అన్నదాత సుఖీభవ, పిఎం కిసాన్ పథకాలు గురించి అడిగి తెలుసుకున్నారు. నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటల సాగు, అగ్రిటెక్, ఫుడ్ ప్రాసెసింగ్, ప్రభుత్వ మద్దతు అనే పంచ సూత్రాలు గురించి రైతులకు అవగాహన కల్పించారు. అలాగే ఎలినినో ప్రభావం, పిఎండిఎస్ గురించి తెలియజేశారు. ప్రకృతి సేద్యంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఎస్.దానకర్ణుడు, సర్పంచ్ భాస్కరరావు, కూటమి నాయకులు రమేష్, విష్ణుపండ, తిరుపతిరావు, వ్యవసాయ విస్తరణాధికారి ప్రభావతి, గ్రామ వ్యవసాయ సహాయకులు కవిత, భాస్కర్, స్వాతి, పలువురు రైతులు పాల్గొన్నారు.

## ఐటీడీఏలో జరుగుతున్న అక్రమాలపై చర్యలు తీసుకోవాలి



మెళియాపుట్టి, మార్చి 24 ప్రభాతవార్త: గిరిజన సంక్షేమ శాఖలో జరుగుతున్న చర్యలు రాజ్యాంగాన్ని బహిరంగంగా ధిక్కరణ జరుగుతుందని గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో విద్యార్థినులపై కుల దూషణలు జరగడం అమానుషమని, బాధ్యులైన ఉపాధ్యాయులపై వెంటనే క్రిమినల్ కేసులు నమోదు చేసి ఎస్సీ/ఎస్టీ చట్టం కింద కఠిన చర్యలు తీసుకోవాలని కమిషన్‌ను ఆదివాసీ (గిరిజన) చైతన్య వేదిక జిల్లా అధ్యక్షులు సవర చొక్కారావు డిమాండ్ చేశారు. ఈ ఘటనలు గిరిజన బాలికల గౌరవాన్ని తుంచివేసే విధంగా ఉన్నాయని పేర్కొన్నారు. అదేవిధంగా, విద్యార్థులకు కలుషిత ఆహారం అందించడం ద్వారా వారి ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. జన్ని కూర్మారావు, పరశురాంపురం కళ్యాణ్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆస్తుల రక్షణ బాధ్యత అధికారులదే : కూన





ఆముదాలవలస, మార్చి 24, (ప్రభాతవార్త): ప్రభుత్వ ఆస్తులను రక్షించవలసిన బాధ్యత మండల స్థాయి అధికారులపై ఉందని ఎమ్మెల్యే, పియుసి కమిటీ చైర్మన్ కూన రవికుమార్ అన్నారు. మంగళవారం ఆముదాలవలస మండల పరిషత్ సమావేశ మందిరంలో ఎంపీపీ తమ్మినేని శారదమ్మ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. సమావేశంలో పాల్గొన్న ఆముదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్ సర్పంచులు ప్రతినిధులు ఇచ్చిన ఫిర్యాదులపై ఎమ్మెల్యే స్పందించారు. గాజులు కొల్లివలస సర్పంచ్ ప్రతినిధి కూర్మారావు తమ పంచాయతీ పరిధిలో ఉన్న రాధాకృష్ణపురం గ్రామంలో ప్రభుత్వ పాఠశాలను స్థలాన్ని కొందరు ఆక్రమించి అమ్ముటకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారని వారిని అడ్డుకోవాలని ఎమ్మెల్యే దృష్టికి తీసుకుని వచ్చారు. దీంతో స్పందించిన ఎమ్మెల్యే రవికుమార్ సంబంధిత గ్రామ కార్యదర్శి పై ఆగ్రహం వ్యక్తం చేస్తూ పంచాయతీ పరిధిలోని ప్రభుత్వఆస్తులపై ప్రభుత్వ అధికారులకు పూర్తి అధికారం ఉందని వాటిని ఆక్రమించిన వారిపై ఫిర్యాదులు చేసి వాటిని అరికట్టాలని సూచించారు. మండల ప్రత్యేక ఆహ్వానితులు తమ్మినేని శ్రీరామ్మూర్తి, జడ్పిటిసి బెండి గోవిందరావు, ఎంపీడీవో ఎస్.రామ్మోహన్రావు, రాష్ట్ర కాలింగా కార్పొరేషన్ డైరెక్టర్ తమ్మినేని చంద్రశేఖర్, తమ్మినేని వాణిశ్రీ, గొంటి అనిల్ కుమార్, ఎన్ని రామచంద్రరావు, గురుగుబెల్లి నీలారావు, నూకరాజు, బొడ్డేపల్లి గౌరీపతిరావు, పైడి లక్ష్మి, చల్లా ఉషారాణి, జనసేన మండల నాయకులు వీరగొట్టపు బాలమురళి, సనపల చెల్లంనాయుడు, మండల పరిషత్ సిబ్బంది, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## జ్ఞానభారతి పాఠశాల కాన్వకేషన్ డే



ఇచ్ఛాపురం, మార్చి 24 ప్రభాతవార్త: జ్ఞానభారతి పాఠశాలలో పాఠశాల కార్యదర్శి, ముఖ్య కార్యనిర్వహణాధికారి జోహార్ ఖాన్ ఆధ్వర్యంలో యూకేజీ విద్యార్థుల కాన్వకేషన్ డే స్నాతకోత్సవం (పట్టా ప్రధానోత్సవం) నిర్వహించారు. ఈ ఉత్సవానికి ముఖ్యఅతిథిగా మండల విద్యాశాఖ అధికారి కే.సూర్యారావు, మున్సిపల్ కమిషనర్ ఎన్.రమేష్, హైకోర్టు న్యాయవాది ఎన్.విశ్వనాథ్ హాజరయ్యారు. వారి చేతుల మీదుగా విద్యార్థులకు యూకేజీ పట్టాలను ప్రధానం చేశారు. ట్రస్టీ రమణ మూర్తి, ప్రిన్సిపాల్ ఇందు భూషణ్ పండా, ప్రధానోపాధ్యాయురాలు రషీదా సుల్తానా, మేనేజర్ ప్రమోద్ కుమార్, అదనపు పరిపాలన అధికారిని సయ్యదా సుల్తానా, ట్రాన్స్‌పోర్ట్ మేనేజర్ అలీం ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

## యూటీఎఫ్ రణభేరి 3.0





ఇచ్ఛాపురం, మార్చి 24, ప్రభాతవార్త : ఉపాధ్యాయుల పెండింగ్ సమస్యలపై యూటిఎఫ్ ఆధ్వర్యంలో రణభేరి 3.0 నిర్వహించారు. ఆర్థిక బకాయిల చెల్లింపు చేయాలని, పిఆర్సి కమిషన్‌ను నియమించాలని, 29 ఐఆర్‌ను ప్రకటించాలని, మెమో 57ను అమలు చేయాలని, హెల్త్ కార్డ్ మెడికల్ బిల్లును విడుదల చేయాలని, కోవిడ్ సమయంలో మరణించిన ఉద్యోగుల కుటుంబ సభ్యులకు కారుణ్య నియామకాలు చేయాలని అనే అంశాల పైన రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శ్రీకాకుళం శాఖ ఆధ్వర్యంలో ఇచ్ఛాపురం నియోజక వర్గ స్థాయిలో ఒక్కరోజు నిరాహార దీక్ష కార్యక్రమంను ఇచ్ఛాపురం పాత బస్‌స్టాండ్‌లో గల వివేకానంద, అంబేద్కర్‌ల విగ్రహాలకు పూల మాలలు వేసి కార్యక్రమాన్ని జిల్లా అధ్యక్షులు లండ బాబురావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఇచ్ఛాపురం, కవిటి, కంచిలి, సోంపేట మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, కార్యకర్తలు పాల్గొన్నారు. జిల్లా కార్యదర్శి మురళి ప్రకాష్, గుడియా శ్రీనివాస్ సాహు, వి.చంటి బాబు, మురళి నాయక్, జి.ఈశ్వరరావు, జి.జానకిరావు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్టీ కమిషన్ చైర్మన్‌కు ఘన సన్మానం



సీతంపేట, మార్చి 24 ప్రభాతవార్త : రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల తెగల కమీషన్ చైర్మన్ ఎస్.బొజ్జిరెడ్డి సభ్యులు మల్లేశ్వరరావు అనితకు జేఏసీ నాయకులు ఘనంగా సన్మానం చేశారు. మంగళవారం సీతంపేట విచ్చేసిన ఆయనను స్థానిక పీఎంఆర్సి అతిథి గృహంలో సన్మానం నిర్వహించారు. ఎస్టీ కమిషన్ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన తర్వాత మొదటిసారిగా సీతంపేట విచ్చేయడంతో ఆయనను సన్మానం చేశారు. పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకు వెళ్లారు. కార్యక్రమంలో డిడి అన్నదొర. జేఏసీ డిప్యూటీ డిఈఓ నారాయుడు జేఏసీ నాయకులు బి.శ్రీనివాసరావు. ఉమామహేశ్వరరావు, రామ్మోహన్, బిడ్డకు తేజేశ్వరరావు, సుబ్బారావు సత్యారావు, లక్ష్మీనారాయణ. గోపి. అడవి రాముడు. కే.కాంతారావు, తదితరులు పాల్గొన్నారు.

## యూటీఎఫ్ ఆధ్వర్యంలో నిరాహార దీక్ష



పాతపట్నం, మార్చి 24 ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్ల పట్ల అవలంబిస్తున్న నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ ఆంధ్రప్రదేశ్ యునైటెడ్ టీచర్స్ ఫెడరేషన్ పిలుపు మేరకు మంగళవారం పాతపట్నం నియోజకవర్గ కేంద్రంలో ఒకరోజు నిరాహార దీక్ష చేపట్టారు. తమ న్యాయ మైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని కోరుతూ ఈ నిరసన నిర్వహించారు. ఈ సందర్భంగా యూటీఎఫ్ నాయకులు మాట్లాడుతూ గత 20 నెలలుగా ప్రభుత్వం ఉద్యోగుల, ఉపాధ్యాయుల, పెన్షనర్ల సమస్యలను గాలికి వదిలేసిందని విమర్శించారు. ముఖ్యంగా 12వ పీఆర్సీ కమిషనర్ నియామకం, పెండింగ్‌లో ఉన్న డీఏల విడుదల, సీపీఎస్ రద్దు వంటి అంశాలపై ప్రభుత్వం స్పష్టమైన హామీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. వెంటనే 12వ పీఆర్సీ కమిషన్ ఛైర్మన్‌ను నియమించాలని, 29 ఐఆర్ ప్రకటించి, పెండింగ్‌లో ఉన్న డీఏ బకాయిలను విడుదల చేయాలన్నారు. కార్యక్రమంలో యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బమ్మిడి శ్రీరామ మూర్తి, కార్యదర్శులు మజ్జి వెంకటరమణ, దండు ప్రకాశరావు, సూరవరపు జయరాం, రాష్ట్ర కౌన్సిలర్ ఎల్.వి.చలం, పాతపట్నం మండల యూటిఎఫ్ అధ్యక్షుడు పూతి రవీంద్ర, మండల ప్రధాన కార్యదర్శి గేదెల కవిశ్వరరావు, ఎల్ ఎన్ పేట మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సనపల ఢిల్లేశ్వరరావు, పాలపర్తి చిన్నారావు, మెళియాపుట్టి మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నీలకంఠశాస్త్రి, కె. రమేష్, హిరమండలం మండల అధ్యక్షులు బానాన బాలదుర్గా ప్రసాద్, సీనియర్ కామ్రేడ్స్ కుమార్ స్వామి, మద్దిల శంకరరావు, కొండపల్లి మనిమాల, ఇతర సీనియర్ కార్యకర్తలు పాల్గొన్నారు. తమ డిమాండ్లు పరిష్కారం కాని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని నాయకులు హెచ్చరించారు.

## సర్పంచ్‌లకు ఎమ్మెల్యే ఆత్మీయ సత్కారం



ఆముదాలవలస, మార్చి 24 (ప్రభాతవార్త) : సర్పంచుల పదవీకాలం ఏప్రిల్ 2తో ముగియ నుండటంతో ఎమ్మెల్యే, పియుసి కమిటీ చైర్మన్ కూన రవికుమార్ ఆత్మీయ సత్కారం నిర్వహించారు. మంగళవారం మండల కార్యాలయంలో మండల పరిషత్ పరిషత్ సమావేశం నిర్వహించారు. మండల సర్వసభ్య సమావేశం అనంతరం గ్రామ సర్పంచులకు ఎంపీపీ తమ్మినేని శారద అధ్యక్షతన ఎమ్మెల్యే కూన రవికుమార్ జడ్పిటిసి బెండి గోవిందరావు మండల ప్రత్యేక ఆహ్వానితులు తమ్మినేని శ్రీరామ్మూర్తి ఆధ్వర్యంలో సర్పంచులకు సన్మానించారు. ఈసందర్భంగా తొగరాం సర్పంచ్ తమ్మినేని వాణిశ్రీ, సర్పంచ్‌గా ఐదేళ్ల పదవీకాలం పూర్తవుతున్నందున ఆమెను ఎమ్మెల్యే కూన రవికు మార్ శాలువాతో సత్కరించి మెమొంటో అందజేసి అభినందించారు. అలాగే శ్రీనివాసాచార్యులపేట సర్పంచ్ బొడ్డేపల్లి గౌరీపతిరావును, కట్యాచార్యులపేట సర్పంచ్ ఎన్ని రామచంద్రరావుతోపాటు ఆముదాలవలస మండలంలోని 30 మంది సర్పంచులను ఎమ్మెల్యే ఆత్మీయ సత్కారం చేశారు. ఎంపీపీ తమ్మినేని శారదమ్మ, ఎంపీడీవో ఎస్.రామ్మోహన్‌రావు, రాష్ట్ర కాలింగా కార్పొరేషన్ డైరెక్టర్ తమ్మినేని చంద్రశేఖర్, నూకరాజు, సనపల డిల్లేశ్వరరావు, సనపల చ్నల్లనాయుడు, గురుగుబెల్లి నీలరావు, చల్ల ఉషారాణి, అధికారులు టిడిపి నాయకులు, మండల పరిషత్ సిబ్బంది, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## టీడీపీ నేత తిరుపతిరావుకు ఎమ్మెల్యే పరామర్శ



కొత్తూరు, మార్చి 24, (ప్రభాతవార్త) : పాతపట్నం నియోజకవర్గం కొత్తూరు మండల కేంద్రానికి చెందిన తెలుగుదేశం పార్టీ ఎంపీటీసీ ప్రతినిధి టోంపల తిరుపతిరావును స్థానిక శాసనసభ్యులు మామిడి గోవిందరావు మంగళవారం పరామర్శించారు. ఇటీవల తిరుపతిరావు అనారోగ్య కారణాలతో శస్త్రచికిత్స చేయించుకుని కోలుకుంటున్న విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే, నేరుగా ఆయన స్వగృహానికి వెళ్లారు. ఈ సందర్భంగా తిరుపతిరావు ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే, ఆయన త్వరగా పూర్తి ఆరోగ్యంతో తిరిగి రావాలని ఆకాంక్షించారు. మెరుగైన వైద్యం కోసం అవసరమైన సూచనలు చేస్తూ ధైర్యం చెప్పారు. టీడీపీ మండల స్థాయి నాయకులు అగతముడి అరుణ్ కుమార్, గ్రేడ్1 కాంట్రాక్టర్ పోగిరి అర్జున, అరుబోలు దశరథ, చోడవరపు రాము, ముగితి కృష్ణ, నూలు వీరభద్ర స్వామి, ఎద్దు దాసునాయుడు, తీమర జగది, తదితరులు పాల్గొన్నారు.

## కొళాయి పైపులైన్‌కు మరమ్మతులు



సంతబొమ్మాళి, మార్చి 24, ప్రభాతవార్త: సంతబొమ్మాళి మేజర్ పంచాయతీలో లక్ష్మీపురం సోర్సు నుంచి వాటర్ ట్యాంక్ వచ్చే మంచినీటి కుళాయి పైపు పాడవ్వడంతో తాగు నీటి ఇబ్బందులు ఏర్పడ్డాయి. ఈ విషయం గ్రామ పంచాయతీ సర్పంచ్ కళింగపట్నం లక్ష్మీ అప్పారావు, కార్యదర్శి దుంపల శ్రీనివాస్ దృష్టిలో పలువురు గ్రామస్తులు పెట్టగా వెంటనే స్పందించి ఆర్డబ్ల్యూఎస్ ఏఈ మహేష్‌తో సంప్రదించి మంగళవారం మరమ్మత్తు పనులు నిర్వహించి తాగునీటిని పునరుద్దరణ చేశారు. దీంతో గ్రామస్తులకు తాగు నీటి ఇబ్బందులు తొలగి ఆనందం వ్యక్తం చేశారు.

## లక్ష్మీనగర్‌లో నూతన బోరు ఏర్పాటు



పాతపట్నం, మార్చి 24, ప్రభాతవార్త: పాతపట్నం మేజర్ పంచాయతీ పరిధిలోని లక్ష్మీనగర్ కాలనీలో (అచ్చుతాపురం) దీర్ఘకాలంగా ఉన్న మంచినీటి సమస్యకు ఎమ్మెల్యే మామిడి గోవిందరావు చొరవతో పరిష్కారం లభించింది. స్థానిక ప్రజల ఇబ్బందులను గమనించిన ఎమ్మెల్యే అధికారులకు నూతన బోరు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు పైల బాబ్జి, పట్టణ అధ్యక్షుడు సైలాడ సతీష్, రాష్ట్ర కళింగ కోమటి కార్పొరేషన్ డైరెక్టర్ శాస నపురి మధుబాబు, నీలమణి దుర్గ ఆలయ కమిటీ ఛైర్మన్ అక్కంద్ర సన్యాసి, ఉర్జన నారాయణరావు, రుంకు చలపతి, బోడ చందు, నల్ల హరి వార్డ్ మెంబర్ దుర్గారావు, గుడి డైరెక్టర్లు శాసనపురి వెంకటరమణ, దాసరి వెంకటరమణ, సరాలి శంకర్ , డోల కుమార్, కాలనీ వాసులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కృషిచేయాలి



సరుబుజ్జిలి, మార్చి 24 ప్రభాతవార్త : మండల కేంద్రంలో గల ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం జరిగిన సర్వసభ్య సమావేశానికి ముఖ్యఅతిథిగా నియోజకవర్గ ఎమ్మెల్యే, పియుసి చైర్మన్ కూన రవికుమార్ హాజరై మండలంలో గల పంచాయతీల అభివృద్ధి పనులు సంక్షేమ పథకాల అమలు ప్రజల సమస్యల పరిష్కారం వంటి అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యలపై దృష్టి సారించాలన్నారు. ప్రభుత్వం చేపడుతున్న పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి చేరేలా కృషి చేయాలని తెలిపారు. 21 పంచాయతీ సర్పంచులకు దుశ్శాలువలతో సన్మానించి వీడ్కోలు చెప్పారు. డిసిసిబి చైర్మన్ శివాల సూర్యనారాయణ, ఎంపీపీ కిల్లి రమాదేవి, మాజీ ఎంపీపీ కిల్లి వెంకట సత్యనారాయణ, ఎంపీడీవో ఎం.పావని, పంచాయతీ సర్పంచులు, ఎంపీటీసీలు, అన్ని శాఖల అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. సమావేశం అనంతరం చెత్త సేకరణ బండ్లను కూన రవికుమార్ ప్రారంభించారు.

## 6 నుంచి మన ఊరు..మన జెండా : సిరిపురం



పాతపట్నం, మార్చి 24 ప్రభాతవార్త: భారతీయ జనతా పార్టీ ఆవిర్భవించి 75 ఏళ్ళు పూర్తయిన సందర్భంగా పార్టీ ప్రస్థానాన్ని, కేంద్ర ప్రభుత్వ అభివృద్ధి పథకాలను ప్రతి ఇంటికి చేరవేసేందుకు ఏప్రిల్ 6 నుండి మన ఊరు మన జెండా కార్యక్రమం నిర్వహించనున్నట్లు బిజేపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ తెలిపారని శ్రీకాకుళం జిల్లా బీజేపీ అధ్యక్షులు సిరిపురం తేజేశ్వరరావు ఓ ప్రకటనలో పేర్కొన్నారు. భాజపా ఆవిర్భవించిన ఏప్రిల్ 6న ఈ కార్యక్రమం ప్రారంభించి జనసంఘ్ ఆవిర్భవించిన అక్టోబర్ 21 వరకు తొలి విడతలో ఆరు నెలల పాటు ఈ కార్యక్రమం కొనసాగిస్తామని వెల్లడించారు. ఫోటో 017

## ఇంటర్‌లో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానం

ఇచ్ఛాపురం, మార్చి 24 ప్రభాతవార్త: పురుషోత్తపురం ఏపీ మోడల్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ దువ్వల వైకుంఠరావు ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈనెల ఏప్రిల్ 30వ తేదీలోగా ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని అన్నారు. ఓసి, బిసి విద్యార్థులు 200 రూపాయలు, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు 150 రూపాయలు రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించాలన్నారు. 10వ తరగతి మెరిట్ ఆధారంగా మే 3వ తేదీన మెరిట్ లిస్ట్ ప్రకటించి, ప్రవేశాలు కల్పిస్తామని ప్రిన్సిపాల్ చెప్పారు. ఎంపీసీ, బైపీసీ, ఎంఈసి, సిఇసి గ్రూపులో ప్రవేశాలు పొందవచ్చని అన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు కళాశాలలో సంప్రదించవచ్చన్నారు. దూర ప్రాంత విద్యార్థులకు హాస్టల్ వసతి కలదని తెలిపారు.

## మద్యం సేవించి వాహనాలు నడిపితే చర్యలు తప్పవు



వీరఘట్టం, మార్చి 24 ప్రభాత వార్త: మద్యం సేవించి వాహనాలు నడిపి, పట్టుబడితే అధికమొత్తంలో జరిమానా లేదా జైలు శిక్ష తప్పవని జిల్లా ఎస్పీ ఎస్.మాధవరెడ్డి హెచ్చరించారు. పాలకొండ పట్టణ పోలీసులకు మద్యం సేవించి, వాహనాలు నడుపుతూ పట్టుబడ్డ 16 మందిని మార్చి 24న జుడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్, పాలకొండ వారి వద్ద హాజరుప ర్చగా, జె.ఎఫ్.సి. ఎం. మెజిస్ట్రేట్ సిహెచ్. హరిప్రియ మద్యం సేవించి వాహనం నడిపి పట్టుబడ్డ 16 మంది వాహనదారులుకు, నలుగురికి 10వేలు, ఐదుగురుకు 5వేలు, ఐదుగురుకు 2,400 రూపాయలు చొప్పున మొత్తంగా 77 వేల రూపాయలు, మిగిలిన ఇద్దరిలో ఒకరికి 10రోజులు, ఇంకొకరికి 4 రోజులు చొప్పున జైలు శిక్ష విధించారు.

# శ్రీకాకుళం వార్త



## నిబంధనల మేరకే పంట నష్టం నమోదు



వీరఘట్టం, మార్చి 24 ప్రభాతవార్త : ప్రభుత్వ నిబంధనల మేరకే మొక్కజొన్న పంట నష్టాన్ని పరిగణలోకి తీసుకొని నమోదు చేయడం జరుగుతుందని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జి.సత్యవతి అన్నారు. మంగళవారం మండలంలోని గ్రామాన్ని సందర్శించి పంట నష్టాన్ని పరిశీలించి రైతులతో మాట్లాడిన సందర్భంగా ఆమె వివరించారు. మొక్కజొన్న గింజ గట్టి పడితే నష్టపరిహారం వర్తించదని ఆమె చెబుతూ ఇటీవల కురిసిన వర్షాలు, గాలులు కారణంగా నాశనమైన మొక్కజొన్న పంటను ఈ సందర్భంగా ఆమె పరిశీలించారు. పాలకొండ ఏ డి ఏ రత్నకుమారి మండల వ్యవసాయశాఖ అధికారి జే.సౌజన్య, గ్రామీణ వ్యవసాయ శాఖ సహాయకులు జి నవీన్ రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## ముమ్మరంగా రైతన్న మీకోసం ..



పాతపట్నం, మార్చి 24 ప్రభాతవార్త: మండలంలోని 18 రైతు సేవా కేంద్రాల పరిధిలోని అన్ని గ్రామాలలో రైతన్న మీకోసం 5వ రోజు కార్యక్రమాలు ముమ్మరంగా నిర్వహించడం జరుగుతుందని మండల వ్యవసాయ శాఖ అధికారి కె.సింహాచలం తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు, కూటమి నాయకులు, ప్రజా ప్రతినిధులు పాల్గొని ప్రభుత్వం వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు నిర్దేశించిన పంచసూత్రాలపై రైతులకు అవగాహన కల్పిస్తున్నారు. అదే విధంగా అన్నదాత సుఖీభవ మరియు పీఎం కిసాన్ పథకాల వివరాలను ఇంటింటా తిరిగి ప్రతి ఒక్కరికి తెలియజేస్తున్నారు. రానున్న రోజుల్లో డిమాండ్ ఆధారిత పంటల సాగుపై రైతులందరూ దృష్టి సారించి ఆర్థిక సుస్థిరతను సాధించాలని, గిరిజన గ్రామాల్లో చిరుధాన్యాల సాగుపై దృష్టి పెట్టి మరింత ఆరోగ్యాన్ని, ఆదాయాన్ని పెంపొందించుకోవాలని కార్యక్రమం ద్వారా గ్రామాల్లో వారుఅవగాహన కల్పిస్తున్నారు.

## శ్రీముఖలింగేశ్వరుడ్ని దర్శించుకున్న బోజిరెడ్డి



జలుమూరు, మార్చి 24 ప్రభాతవార్త: దక్షిణ కాశీగా ప్రసిద్ధిగాంచిన శ్రీముఖలింగేశ్వర స్వామిని రాష్ట్ర ఎస్టీ కమిషనర్ సోళ్ల భోజిరెడ్డి దర్శించుకున్నట్లు ఏవో టి.ఏడుకొండలు పేర్కొన్నారు. కమిషనర్‌ను పూర్ణకుంభంతో స్వాగతం పలికినట్లు తెలిపారు. పురోహితులు ఆయన పేరు మీదుగా గోత్రనామాలు చదివి, పసుపు కుంకుమలతో పూజలు చేశారు. ఆలయం ప్రాధాన్యతను తెలిపారు. స్థానిక ఎమ్మార్వో జే.రామారావు, ఆలయ పాలకమండలి చైర్మన్ శివప్రసాద్ పాడి, స్థానిక ఎస్సై అశోక్ బాబు, సిబ్బంది పాల్గొన్నారు.

## పశువుల దాహార్తి తీర్చుతున్న నీటి తొట్టెలు



పాతపట్నం, మార్చి 24 ప్రభాతవార్త: మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం ద్వారా నిర్మించబడిన నీటి తొట్టి పాడి పశువులు, మూగజీవాల దాహార్తిని తీర్చుతున్నాయని కొరసవాడ పశుచికిత్సలయం వైద్యాధికారి డా. పారశెల్లి అనిల్ తెలియజేశారు. పాతపట్నం మండలం బూరగాం గ్రామంలో నిర్మించిన నీటి తొట్టెను స్థానిక సర్పంచ్ ప్రహరాజ పొలై, జనసేన నాయకులు హేమంత్ పొలైతో కలిసి మంగళవారం సందర్శించారు. నీటి తొట్టిలో ఎల్లప్పుడూ మంచినీరు ఉండేటట్లు చర్యలు చేపట్టాలని పంచాయతీ సిబ్బందిని కోరారు.

## ఆదివారం సంతలో సాయి జలప్రసాద కేంద్రం



కంచిలి, మార్చి 24 ప్రభాతవార్త : మకరాంపురం గ్రామంలోని శ్రీ షిర్డీ సాయిబాబా ఆలయ ధర్మకర్త బెందాళం రమణ ఆధ్వర్యంలో బాలక ఆనందరావు ఆర్థిక సహాయంతో ఆదివారం సంతలో వ్యాపారులు, ప్రజల కోసం సాయి జల ప్రసాద కేంద్రం ఏర్పాటు చేశారు. మకరాంపురం పంచాయతీ పరిధిలో ప్రతి ఆదివారం జరిగే ఈ సంతకు ఆంధ్ర, ఒరిస్సా, పశ్చిమబెంగాల్ ప్రాంతాల నుంచి వ్యాపారులు భారీగా తరలి వస్తుంటారు. ఈ చుట్టుపక్కల గ్రామాల నుంచి కూడా వేలాది మంది ప్రజలు సంతకు హాజరై తమకు కావలసిన వస్తువులను కొనుగోలు చేస్తుంటారు. ప్రతివారం జరిగే సంతలో దొరకని వస్తువంటూ లేదని స్థానికులు తెలిపారు. సంతకు వచ్చే ప్రజలకు తాగునీటి సౌకర్యం కల్పించేందుకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మంచినీటి ట్యాంకును మంగళవారం కంచిలి ఎస్సై పి.పారినాయుడు ప్రారంభించారు. ఈ జల ప్రసాద కేంద్రం ద్వారా ప్రజలకు ఉపశమనం కలుగుతుందని ధర్మకర్త రమణ తెలిపారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెన్నో చేపట్టనున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ సందర్భంగా ఎస్సై పి.పారినాయుడును ధర్మకర్త బెందాళం రమణ స్వామి, ఆలయ కమిటీ సభ్యులు పుష్పగుచ్ఛం అందించి శాలువాలతో ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు బెందాళం అనీల్ కుమార్, ఎలుసూరి పార్వతీశం, బెందాళం విజయ్, బొగియా గోవిందరావు, ఈశ్వరరావు, మల్లార్పు సాయి కార్తీక్, ఏడు కొండలు, బంగారు ధర్మారావు, తదితరులు పాల్గొన్నారు.

## ఆరేళ్ల బాలికపై అఘాయిత్యం

ఇచ్ఛాపురం, మార్చి 24, ప్రభాత వార్త: మండలం బొడ్డకాలి గ్రామంలో ఆరేళ్ళ మైనర్ బాలికపై అఘాయిత్యానికి పాల్పడిన ఘటన ఆలస్యంగా వెలుగుచూసింది. ఈ నెల 18 న ఉదయం 11 గంటల ప్రాంతంలో గ్రామ చివరలో బాలిక ఆడుతుండగా అదే గ్రామానికి చెందిన లండ తులసీ అనే 31 ఏళ్ల యువకుడు ఆ పాప ను పక్కకి ఎవరు లేని ప్రదేశానికి తీసుకెళ్ళి ఒడిలో కూర్చోపెట్టుకొని అత్యాచార యత్నం చేసినట్లు మంగళవారం రూరల్ పోలీస్ స్టేషన్లో కుటుంబ సభ్యులు గ్రామస్తులు పిర్యాదు చేసారు. ఈ మేరకు రూరల్ ఎస్ ఐ అర్ జనార్ధన రావు ఫోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



నేడు రాజాం పాత బస్టాండ్ ఆవరణంలో ఉన్న నవ దుర్గ అమ్మవారి హుండీ లెక్కింపు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈవో శ్యామలరావుతో పాటు ఆలయ వంశీకులు వానపల్లి నర్సింగరావు తెలిపారు.

ప్రభాతవార్త-రాజాం


కెనరా బ్యాంక్ Canara Bank

ప్రాంతీయ కార్యాలయం : విజయనగరం
రికవరీ సెక్షన్, పాత బాలాజీ జంక్షన్,
రింగ్ రోడ్డు, విజయనగరం-535002.

**ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారులకు డిమాండ్ నోటీసు**

టు:
1) శ్రీమతి మద్దిల పద్మ, భర్త : మద్దిలి డిల్లేశ్వరరావు, డి నెం.3-1-121, అంబుసోలి, పలాస కాశీబుగ్గ, పలాస, శ్రీకాకుళం, ఆంధ్రప్రదేశ్-532222. (ఋణగ్రహీత)
2) శ్రీ మద్దిలి ఢిల్లేశ్వరరావు, డి నెం.3-1-121, అంబుసోలి, పలాస కాశీబుగ్గ, పలాస, శ్రీకాకుళం, ఆంధ్రప్రదేశ్-532222. (సహ-ఋణగ్రహీత)

డియర్ సర్ / మేడమ్,

విషయం: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 లోని సెక్షన్ 13(2) ప్రకారం డిమాండ్ నోటీసు.

మా కెనరా బ్యాంక్, పలాస కాశీబుగ్గ బ్రాంచ్ నుండి 1) శ్రీమతి మద్దిల పద్మ మరియు 2) శ్రీ మద్దిలి ఢిల్లేశ్వరరావు వారు పొందిన లోన్/ఋణ సౌకర్యాల వివరములు:

| లోన్ స్వభావం & లోన్ అకౌంట్ నెం. | లోన్ మొత్తం మరియు లోన్ తేది | తేది నాటికి బకాయి మొత్తం వడ్డీతో | వడ్డీ రేటు |
|---|---|---|---|
| HOUSING LOAN A/c No.160000336598 | రూ.3,15,000/- తేది. 18.11.2021 | రూ. 3,41,731.00 | ప్రస్తుతం 8.05% + 2.00% పీనల్ వడ్డీ |

నూకు తనఖా పెట్టిన వ్యక్తి/వ్యక్తులచే వ్రాసి ఇవ్వబడిన సంబంధిత డాక్యుమెంట్ల ద్వారా ఈ నోటీసును షెడ్యూలులో వివరించిన ఆస్తుల తనఖా ద్వారా పైన తెలిపిన ఋణాలు/ఋణసౌకర్యాలకు తగు విధంగా హామీ కల్పించబడినది. పేర్కొన్న నియమ నిబంధనల ప్రకారం తమ ఋణాలను చెల్లించడంలో పైన తెలిపిన మీరు విఫలమైనందున బ్యాంక్ సదరు ఋణాన్ని తేది.18.03.2026 న నిరర్థక ఆస్తి (ఎన్.పి.ఎ)గా వర్గీకరించింది. అందువలన ఈ నోటీసు తేది నుండి 60 రోజులలోగా రూ.3,41,731/- (అక్షరాల మూడు లక్షల నలభై ఒక్క వేల ఏడు వందల ముప్పై ఒక్క రూపాయలు మాత్రమే) + తదుపరి వడ్డీ, ఖర్చులు కలిపి మొత్తమును చెల్లించవలసిందిగా కోరుతూ సంబంధిత చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద మీకు ఈ నోటీసు జారీ చేయుచున్నాము. చెల్లించడంలో విఫలమైతే సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అన్ని లేదా ఏవేని హక్కును మేము వినియోగించుకుంటాము.

ఇంతే కాకుండా మా ముందస్తు సమ్మతి లేకుండా ఏ విధంగానూ షెడ్యూలులో తెలిపిన ఏ సెక్యూర్డ్ ఆస్తులతో ఏ రకంగానూ వ్యవహరించకుండా మీరు నిరోధింపబడుచున్నారు. సదరు చట్టం మరియు/ లేదా అమలులో ఉన్న చట్టం క్రింద లభించే ఏవేని ఇతర హక్కుకు ఎటువంటి ప్రతికూల అభిప్రాయం లేకుండా ఈ నోటీసు ఇవ్వబడింది.

SARFAESI చట్టం నందలి సెక్షన్ 13, సబ్ సెక్షన్ (8) ప్రకారము మీరు తనఖా ఆస్తులను విడిపించుకోవటానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించుకోగలరని సూచించడమైనది. మా బ్రాంచ్ రికార్డులో అందుబాటులో ఉన్న మీ చిరునామాకు తిరుగు రశీదుతో కూడిన రిజిష్టర్ పోస్టు ద్వారా డిమాండ్ నోటీసు పంపించడం జరిగింది.

**తనఖా / తాకట్టు వుంచిన ఆస్తి యొక్క నిర్దిష్ట వివరాలు దిగువున పేర్కొనబడినవి**

షెడ్యూల్-ఎ : శ్రీకాకుళం జిల్లా, పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలోని కాశీబుగ్గ సబ్ రిజిస్ట్రేషన్, బొడ్డపాడు ఏరియా, సర్వే నెం.67/5 నందు మొత్తం విస్తీర్ణం ఎ. 20.00 సెంట్ల భూమి కలదు.

షెడ్యూల్-బి : బొడ్డపాడు, PMAY(U)-వైఎస్ఆర్ జగనన్న నగర్ యొక్క సర్వే నెం.67/5 భాగం నందు మొత్తం బ్లాక్ ఏరియా 543.09 చ॥గ॥లులోని అవిభాజ్యమైన వాటాతో ఉన్న భూమి 19 చ॥గ॥లు విస్తీర్ణం 365 చ॥అ॥లుతో (కామన్ ఏరియాలలోని ప్రతిపాదిత వాటాతో కలిపి) మొదటి అంతస్తులోని ఫ్లాట్ నెం.F12, బ్లాక్ నెం.B5 లోని ఒక ఫ్లాట్. బ్లాక్ హద్దులు (B5 బ్లాక్) : ఉత్తరం : రోడ్డు, దక్షిణం : B5 & B11 కు మధ్యన ఉన్న ఓపెన్ ప్లేస్, తూర్పు : ఓపెన్ ప్లేస్, పడమర : రోడ్డు. మొదటి అంతస్తులోని ఫ్లాట్ నెం.F12 యొక్క హద్దులు : ఉత్తరం : ఓపెన్ స్పేస్, దక్షిణం : F11, తూర్పు : కారిడార్ మరియు F1, పడమర : ఓపెన్ స్పేస్.

CERSAI ID: 400080245481, టైటిల్ హోల్డర్ : శ్రీమతి మద్దిల పద్మ

తేది : 20.03.2026
ప్రదేశం : విజయనగరం

సం/- అధీకృత అధికారి
కెనరా బ్యాంక్

25vzm15:25vzm15.qxd 24-03-2026 23:08 Page 1



## 28న సెక్రటేరియట్ ముట్టడి : యూటీఎఫ్



చీపురుపల్లి, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత ఇచ్చిన హామీలను మరిచి ఉద్యోగులకు అన్యాయం చేస్తుందంటూ పలు ఉపాధ్యాయ సంఘాల నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. మంగళవారం నాడు చీపురుపల్లి తాసిల్దార్ కార్యాలయం ముందు ఉపాధ్యాయ సమస్యల పట్ల నిరసన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. రణభేరి 3.0 కార్యక్రమంలో భాగంగా పలువురు ఉద్యోగులు నిరసనలు పాల్గొని వారి డిమాండ్లను తక్షణమే ప్రభుత్వం తీర్చాలని కోరారు.ప్రత్యేకించి పెండింగ్ డిఎల మంజూరు చేయాలని కోరారు. అదేవిధంగా ఐఆర్ అమలు పిఆర్సి కమిషన్ నియా మకం, ఆర్థిక బకాయిల విడుదల, మెమో 57 అమలు జరపాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కెఎస్ ఎస్ ప్రసాద్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, డి రాము, రాష్ట్ర నాయకులు ఏ. సత్య శ్రీనివాస్, ఎం రఘునాథ రాజు, డి భూపతి, నాలుగు మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

## సర్వేలో సమస్యలను పరిష్కరించుకోండి : తహసీల్దార్



చీపురుపల్లి, మార్చి 24, ప్రభాతవార్త : చీపురుపల్లి మండలంలో ప్రస్తుతం జరుగుతున్న భూ సర్వే ను సద్వినియోగం చేసుకొని రైతులు తమ సమస్యలను పరిష్కరించుకోవాలని చీపురుపల్లి తాసిల్దార్ డి ధర్మరాజు రైతులకు సూచించారు. మంగళవారం నాడు తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ చీపురుపల్లి మండలం ప్రస్తుతం గొల్లలపాలెం, నిమ్మలవలస, మెట్టపల్లి, పతికేయవలస, ఆంజనేయ పురం, పెదనాడపల్లి, ఇటకర్లపల్లి గ్రామాలలో రి సర్వే జరుగుతుందని వివరించారు. సంబంధిత గ్రామాల రైతులు సర్వే జరిగిన సమయంలో తమ సమస్యలను సర్వే అధికారులు దృష్టికి తీసుకురావాలని, భూ సమస్యలను పరిష్కరించుకోవాలని ఆయన కోరారు.

## జనాభా లెక్కలు సక్రమంగా నిర్వహించాలి : డీడీవో



చీపురుపల్లి, మార్చి 24, ప్రభాతవార్త : మండలంలో చేపట్టే జనాభా లెక్కల నమోదు కార్యక్రమం సమర్థవంతముగా నిర్వహించాలని డిడిఓ కే. హేమసుందర్ సర్వే అధికారులకు సూచించారు. మంగళవా రం నాడు స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో రెవెన్యూ సిబ్బందికి ఒకరోజు శిక్షణ తరగతులను నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాల వారీగా చేపట్టనున్న జనాభా లెక్కల కార్యక్రమం పైన ఆయన పలు సూచనలు చేశారు. గ్రామాల వారీగా సర్వేయరులు గ్రామము మ్యాప్‌లను తయారు చేసుకుని ఉంచాలని తెలిపారు. అదే విధముగా పంచాయతీ కార్యదర్శిలు గ్రామంలో ఉన్న ఇండ్ల వివరాలను సిద్ధం చేసి ఉంచాలని. తద్వారా సచివాలయం స్థాయిలో జరిగే సెన్సస్ ను గణన చేపట్టాలని సూచించారు. వి ఆర్ ఓ లు, పంచాయతీ కార్యదర్శిలు, సర్వేయరులు సమన్వయంతో ఈ గణన ను పూర్తి చేయాలని కోరారు. ఈ జనాభా లెక్కలు ఆన్లైన్‌లో డిజిటల్ విధానంలో జరగనున్నాయని వివరించారు. గ్రామాలలో సర్వే జరపనున్న సిబ్బంది అంకితభావంతో పూర్తిస్థాయిలో సర్వేలను నిర్వహించాలని కోరారు. నిర్ణీత గడువులోగా సర్వేన పూర్తి చేయాలని సూచించారు. స్థానిక తాసిల్దార్ డి ధర్మరాజు, డిటి సూర్యకాంతం, డిప్యూటీ ఎంపీడీవో అప్పలనాయుడు, పలువుర రెవెన్యూ వీఆర్వోలు సర్వేయర్లు పాల్గొన్నారు.

## మిమ్స్ అకడమిక్ డైరెక్టర్‌కు ప్రతిష్టాత్మక జాతీయ అవార్డు



నెల్లిమర్ల, మార్చి 24, ప్రభాతవార్త : నెల్లిమర్లలోని మిమ్స్ వైద్య కళాశాల అకడమిక్ డైరెక్టర్‌గా వ్యవహరి స్తున్న ప్రొఫెసర్ తన్నీరు వేణుగోపాలరావుకు ప్రతిష్టాత్మక జాతీయ అవార్డు లభించింది. అనస్థీషియా వైద్య శాస్త్ర బోధన విభాగంలో వేణుగోపాలరావు అందిస్తున్న విశేషసేవలను తమిళనాడు రాష్ట్రంలోని కోయంబత్తూర్ కేంద్రంగా పనిచేస్తున్న నేషనల్ ఫౌండేషన్ ఫర్ ఎంటర్ పెన్యూ ర్షిప్ డెవలప్మెంట్ (ఎన్.ఎఫ్.ఇ.డి) సంస్థ ప్రతినిధులు గుర్తించి ప్రొఫెసర్ వేణుగోపాల్‌రావుకు అవార్డును ప్రకటించారు. కోయంబత్తూర్‌లో ఇటీవల జరిగిన గ్లోబల్ కాంక్లేవ్ ఆన్ సస్టైనబుల్ డెవలప్మెంట్ సదస్సులో 39వ సమగ్ర జాతీయ అవార్డు 2026ను సంస్థ చైర్మన్ ప్రొఫెసర్ డాక్టర్ ఆర్. గణేషన్ చేతులమీదుగా ప్రొఫెసర్ వేణుగోపాలరావు అందుకున్నారు. కార్యక్రమంలో భాగంగా అవార్డును, ప్రశంసపత్రాన్ని జ్ఞాపికను వేణుగోపాలరావుకు సంస్థ ప్రతినిధులు అందజేశారు. అవార్డు రావడం పట్ల మిమ్స్ వైద్య కళాశాల చైర్మన్ అల్లూరి సత్యనారాయణ రాజు, మేనేజింగ్ ట్రస్టీ డాక్టర్ ప్రవీణ్ వర్మ, లైఫ్ ట్రస్టీ రామకృష్ణరాజు, డీన్ డాక్టర్ లక్ష్మీ కుమార్, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ నాయక్,మెడికల్ డైరెక్టర్ డాక్టర్ రఘురాం,ఏవో గణేష్ హర్షం వ్యక్తం చేస్తూ ఆయనను అభినందించారు.

## రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలి



నెల్లిమర్ల, మార్చి 24, ప్రభాతవార్త: రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలని జిల్లా రజక కుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు తంగేటి భాస్కరరావు డిమాండ్ చేశారు.జిల్లా రజక సంఘం ఆధ్వర్యంలో మంగళవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రజకులు నానాటికి ఆర్థికంగా మరింత వెనుకబడి పోతున్నారని ఆయన తెలిపారు. రజకుల అభ్యున్నతికి ప్రభుత్వము సంక్షేమ పథకాలు అమలు చేయాలని, సబ్సిడీ రుణాలు ఇవ్వాలని, ఉచితంగా పనిముట్లు అందజేయా లని భాస్కరరావు డిమాండ్ చేశారు. ఎస్సీ జాబితాలో చేర్చేందుకు అవసరమైన చర్యలను ప్రభుత్వం చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. రజక కుల సంక్షేమ సంఘం జిల్లా నాయకులు స్వర్గీయ మలిచర్ల దుర్గారావు జయంతి కార్యక్రమాన్ని ఏప్రిల్ 12వ తేదీన ఘనంగా నిర్వహించాలని సమావేశం తీర్మానించినట్లు ఆయన వెల్లడించారు. విశ్వకర్మ పథకం కొంతమందికి అమలు కాలేదని, అందరికీ అమలయ్యేలా ప్రభుత్వం పై ఒత్తిడి తేవలసి ఉందని భాస్కరరావు తెలిపారు. జిల్లా అధ్యక్షుడు తంగేటి భాస్కరరావు తో పాటు జిల్లా కార్యదర్శి జంప చిన్న, ఉపాధ్యక్షులు శీల తాతారావు,శ్రీను, కార్యవర్గ సభ్యులు అప్పల రాజు,యూత్ కమిటీ టౌన్ అధ్యక్షులు సతీష్, దేవుడుబాబు, అప్పారావు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి



నెల్లిమర్ల, మార్చి 24, ప్రభాతవార్త: ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కెఎస్ఎస్ ప్రసాద్ డిమాండ్ చేశారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయం ప్రాంగణంలోని ఎమ్మార్వో కార్యాలయం వద్ద ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటిఎఫ్) ఆధ్వర్యంలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి పతివాడ త్రినాధ్ నాయకత్వంలో రణభేరి పేరుతో మంగళవారం నిరాహారదీక్ష చేపట్టారు. యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కెఎస్ఎస్ ప్రసాద్ శిబిరాన్ని సందర్శించి, దీక్షకు సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 12వ పీఆర్సీ వెంటనే ప్రకటించాలని, డీఏలు, బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు. మెమో 57 అమలు చేయాలన్నారు. కార్యక్రమంలో యుటిఎఫ్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మద్దిల సత్యనారాయణ, గొర్లి మధు, జిల్లా కార్యదర్శి సూర్యా రావు ఏపీఎస్జీవో జిల్లా ఉపాధ్యక్షుడు లెంక తౌడు, ఏఎన్ఎంల సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు ఏ. మాధవి, ఎపిజిఈఏ నెల్లిమర్ల తాలూకా అధ్యక్షుడు వీరన్న దొర, ఎ పి యన్ జి జి ఒ నెల్లిమర్ల తాలూకా కార్యదర్శి మోహన్ రావు, యు టి ఎఫ్ మండల నాయకులు యస్. చలపతి రావు, బి. రామారావు, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయిలో కౌముది స్కూల్ విద్యార్థుల ప్రతిభ




శృంగవరపుకోట,మార్చి24, ప్రభాతవార్త : రాష్ట్ర స్థాయిలో ఎస్.కోట మోహంతీస్ కౌముది గ్లోబల్ స్కూల్ విద్యార్థులు మంచి ప్రతిభను చాటారు.ఇటీవల ఏపీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాలు ఉమ్మడిగా నిర్వహించిన కల్పనా చావ్లా క్రియేటివ్ మైండ్ ఒలింపియాడ్ పరీక్షల్లో కౌముది విద్యార్థులు వరుసగా మూడు ర్యాంకులు సాధించారు. తొమ్మిదివ తరగతి చదువుతున్న డి.చరిష్మ నాయుడు మొదటి ర్యాంక్,ఏడవ తరగతి డి.మాన్విక రెండో ర్యాంక్,ఆరవ తరగతి కె.కీర్తిశ్రీ మూడవ ర్యాంక్ సాధించారు. వచ్చే నెల ఏప్రిల్ రెండవ తేదీన గుంటూరులో నిర్వహించనున్న 14వ అభ్యాసోత్సవం కార్యక్రమంలో ర్యాంక్ లు సాధించిన ముగ్గురు విద్యార్థులను ఘనంగా సత్కరించనున్నారు.రాష్ట్ర స్థాయిలో ర్యాంకులు సాధించి స్కూల్ కు మంచి గౌరవం తీసుకొచ్చిన ముగ్గురు విద్యార్థులును స్కూల్ అధినేత శాంతి మోహంతి,ఉపాధ్యాయులు,విద్యార్థుల తల్లితండ్రులు అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని వారు ఆకాంక్షించారు.

## మజ్జిగ చలివేంద్రం ప్రారంభం




రామభద్రపురం, ప్రభాతవార్త : రామభద్రపురం జాతీయ రహదారి పక్కన ఉగాది సందర్భంగా గురువారం బాలాజీ బ్యాటరీ షాప్ యజమాని ఇందూపు పోలిరాజు చేతుల మీదుగా మజ్జిగ చలివేంద్రం ప్రారంభించారు. రహదారిపై వెళ్తున్న ప్రయాణికు లంతా 300 మందికి మజ్జిగ పంపిణీ చేశారు. కార్యక్రమంలో విశ్రాంత ఉపాధ్యాయుడు చొక్కాపు తిరుపతిరావు, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల హామీలు నెరవేర్చాలి : సీపీఐ



రామభద్రపురం, ప్రభాత వార్త: కూటమి ప్రభుత్వ ఎన్నికలు ముందు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి సీపీఐ ఆనంద్ రావు... భారత్ కమ్యూనిస్టు పార్టీ సిపిఐ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా తేదీ 24 3 2026 గ్రామీణ ప్రాంతంలో మూడు సెంట్లు పట్టణ ప్రాంతంలో రెండు సెంట్లు ఇంట్లి నిర్మాణానికై ఐదు లక్షల రూపాయలు మంజూరు చేస్తామని ఎన్నికల ముందు ఈ కూటమి ప్రభుత్వం ఎన్నో హామీలు గుప్పించి నందున తక్షణమే ఇంటి నిర్మాణానికి ఐదు లక్షలు ఇంటి స్థలం మూడు సెంట్లు కేటాయించాలని అర్హులైనట్టు నిరుపేదలకు మీరు ఇస్తానన్నటువంటి ప్రతి మహిళకు 1500 రూపాయలు నెలకు ఇస్తానని చెప్పారు తక్షణమే ఇవ్వాలి అలాగే జాతీయ ఉపాధి పథకం కూలీలకు ..200 రోజులు పని దినాలు కల్పించాలి 600 రూపాయలు కూలి చెల్లించాలని పనిచేసే ప్రదేశంలో టెన్త్ వెయ్యాలి మంచినీరు ఇవ్వాలి మజ్జిగ ఇవ్వాలి మందులు కిట్టు ఉండాలి పలుకు పారాతట్ట బుట్ట అని ప్రభుత్వ ఇవ్వాలని చెప్పేసి మేము డిమాండ్ చేస్తున్న ఉన్నాము సమ్మర్ అలవలస కూడా పెంచాలి పెండింగ్ లో ఉన్నటువంటి భూ సమస్యలన్నీ పరిష్కరించి 22ఏ జాబితాల నుంచి పేదల సాగు చేస్తున్న భూములను బయట పడేయాలి వన్ బి అడంగల్ వచ్చేలాగా చూడాలి ఇప్పటికే సాగులో ఉన్నటువంటి పేదలకు పట్టాలు ఇవ్వాలని చెప్పేసి ఈ సందర్భంగా ఈరోజు రాంబద్రపురం మండల తాసిల్దార్ కార్యాలయం వద్ద సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి అలమండ ఆనందరావు నాయకత్వంలో ధర్నా చేయడం జరిగినది

## రైతుల సంక్షేమానికి ప్రాధాన్యం : టీడీపీ



నెల్లిమర్ల, మార్చి24, ప్రభాతవార్త : రైతుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి పని చేస్తున్నదని టిడిపి సీనియర్ నాయకుడు, విశాఖపట్నం ఉత్తర నియోజకవర్గం పరిశీలకుడు సువ్వాడ రవి శేఖర్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు రైతన్న మీకోసం కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఆయన పార్టీ నాయకులతో కలిసి మండలంలోని సతివాడ, నెలివాడ గ్రామాల్లో పర్యటించారు. అన్నదాత సుఖీభవ అర్హులైన వారి ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను వారికి వివరించారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు సువ్వాడ రవిశేఖర్ తోపాటు పార్టీ సీనియర్ నాయకుడు గేదెల రాజారావు, జిల్లా తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి తాడ్డి సత్యనారాయణ, పార్టీ ఎస్సి సెల్ అధికార ప్రతినిధి పోతల రాజప్పన్న, తెలుగు యువత మండల కమిటీ అధ్యక్షుడు నల్లం శ్రీనివాసరావు, గ్రామ కమిటీ అధ్యక్షుడు కోరాడ శ్రీను, కోటపాటి తిరుపతిరావు, తదితరులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాజకీయ నాయకులకు పదవులు శాశ్వతం కాదు : చిన్న శ్రీను



సాలూరు, మార్చి 24, ప్రభాతవార్త : రాష్ట్రంలో అరవై ఏళ్లు నిండిన అర్హులైన వారికి ఒక్క పెన్షన్ ఇవ్వలేని పరిస్థితుల్లో కూటమి సర్కార్ ఉందని ఉమ్మడి జిల్లా జడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు (చిన్నశ్రీను) ఆరోపించారు. మంగళవారం మాజీ డీసీఎం రాజన్నదొర నివాసం వద్ద ఏర్పాటుచేసిన ప్రెస్మీట్లో ఆయన మాట్లాడారు.టీడీపీ నాయకులు అధికారం ఉంది కదా అని అధికారులను చెప్పుచేతల్లో పెట్టుకుని ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు.అలాగే రాజకీయ నాయకులకు పదవుల శాశ్వతం కాదని ప్రతీ ఐదేళ్లకు గవర్నమెంట్ మారుతుందని ఇంకా ప్రజా ప్రతినిధులు మారుతారని ఆఫీసర్స్ జీవో ఫాలో అవ్వాలని సూచించారు.అంతే కాకుండా రాబోయేది వైసీపీ ప్రభుత్వమని అప్పుడు అధికారులకు గుణపాఠం నేర్పుతామని క్లారిటీ ఇచ్చారు.పార్టీ నాయకులు మావుడి.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## చెరకు పంట లాభదాయం : ఏవో



దత్తిరాజేరు, మార్చి 24, ప్రభాత వార్త : వరి పంట కన్నా చెరుకు పంట రైతులు వేసుకున్నట్లయితే ఎక్కువ లాభాలు వస్తాయని వ్యవసాయ అధికారి గోవిందమ్మ అన్నారు ఆత్మ సౌజన్యంతో కె కొత్తవలస గ్రామంలో చెరుకు పంట పై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఖరీఫ్లో పంటలపై రైతులకు ముందుగా అవగాహన కల్పిస్తున్నామన్నారు పెట్టుబడి తక్కువ ఆదాయం ఎక్కువ వచ్చే పంటలు రైతులు వేసుకోవాలన్నారు. ప్రధానంగా చెరుకు పామాయిల్ వంటి పంటలపై రైతులకు అవగాహన కల్పించారు. చెరకు పంటపై ఎకరాకు 45 వేలు లాభం వస్తుందని పామాయిల్ పంటపై ఎకరాకు లక్ష రూపాయలు మిగులుతుందన్నారు. చెరుకు పంట పండించిన రైతులకు షుగర్ ఫ్యాక్టరీ వారు ట్రాన్స్పోర్ట్ సదుపాయం కల్పిస్తామని అన్నారు. మూడు రోజుల్లో రైతు యొక్క అకౌంట్ కు తనకు 3300 రూపాయలు చొప్పున జమ చేయడం జరుగుతుందన్నారు. రైతులు ఈ క్రాఫ్ట్ ఈ కేవైసీ తప్పనిసరిగా చేయించుకోవాలన్నారు. వ్యవసాయ సహాయకులు లీలా కృష్ణ గ్రామసర్పంచ్ వెంకట నాయుడు రైతులు పాల్గొన్నారు.

## ముస్తాబుతో ఆరోగ్యకరమైన గ్రామాలు తీర్చిదిద్దడమే లక్ష్యం : కలెక్టర్



కురుపాం, మార్చి 24, ప్రభాతవార్త: గ్రామాల రూపురేఖలను మార్చి, ఆరోగ్యకరమైన వాతావరణా న్ని ప్రజలకు అందించడమే ఖిముస్తాబుఖి కార్యక్ర మం ముఖ్య ఉద్దేశమని జిల్లా కలెక్టర్ డా. ఎన్. ప్రభాకర రెడ్డి పేర్కొన్నారు. అందరూ పట్టణాల్ని చూసి ఇలా ఉండాలని చెబుతారని, కానీ మీ శ్రమదా నంతో మీ గ్రామాన్ని సుందరంగా తీర్చిదిద్దుకొని అందరికీ ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. మంగళవారం గుమ్మలక్ష్మీపురం మండలంలోని ముస్తాబు గ్రామంగా రూపుదిద్దుకున్న కురాసింగి గ్రామానికి కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలోని పాఠశాల, అంగన్వాడీ కేంద్రం, గ్రామాన్ని ,పరిసరాలను అత్యంత సుందరంగా ముస్తాబు చేసిన గ్రామస్తులను, అధికారులను కలెక్టర్ అభినందించారు. జిల్లాలో, రాష్ట్రంలో మొట్టమొదటిసారిగా ఇటువంటి ఘనత మీ గ్రామానికే దక్కిందని, ఇది చరిత్రలో నిలిచిపోతుందని కితాబిచ్చారు. ముస్తాబు అంటే కేవలం అలంకరణ మాత్రమే కాదని, ఇంటిని, గ్రామాన్ని, పాఠశాలను శుభ్రంగా ఉంచుకోవడం ద్వారా రోగాల బారి నుండి తప్పుకోవడమే దీని అసలు లక్ష్యమని స్పష్టం చేశారు.

## వైసీపీ గ్రామస్థాయి కమిటీలు త్వరితగతిన పూర్తిచేయాలి



గరివిడి, మార్చి 24, ప్రభాతవార్త: గ్రామ స్థాయిలో వైకాపా కమిటీలు త్వరితగతిన పూర్తి చేయాలని శాసనమండలి విపక్ష నేత బొత్స సత్యనారాయణ గుర్ల మండల వైకాపా నాయ కులతో ఏర్పాటు చేసిన సమావేశంలో అన్నారు. పార్టీ భవిష్యత్తు కార్యాచరణ ,సంస్థాగత బలోపేతం, గుర్ల మండల రాజకీయ పరిస్థితులపై స్థానిక బొత్స సత్యనారాయణ క్యాంప్ కార్యాలయంలో మంగళవారం సాయంత్రం జరిగిన సమావేశంలో శాసన మండలి విపక్ష నేత మాట్లాడుతూ పార్టీ పటిష్టానికి ప్రతీ ఒక్కరూ బాధ్యతగా పనిచేయాలన్నారు. గ్రామ కమిటీలు పూర్తి చేసి పార్టీలో జవసత్వాన్ని నింపాలన్నారు. సమావేశంలో మాజీ ఎంపీ బెల్లాన చంద్రశేఖర్, వైకాపా యువ నేతలు డాక్టర్ బొత్స సందీప్, డాక్టర్ బొత్స అనూష ,గుర్ల మండల వైకాపా నాయకులు కె వి సూర్యానారాయణ రాజు, ప్రమీల పొట్నూరు, బెల్లాన బంగారు నాయుడు, పొట్నూరు సన్యాసి నాయుడు, తోట తిరుపతి రావు ప్రభృతులు పాల్గొన్నారు.

## ఆటోవాలా పొట్టకొట్టి .. ఎన్టీఆర్ బొమ్మ పెట్టడం అన్యాయం .. !



సాలూరు, మార్చి 24, ప్రభాతవార్త : స్వర్గీయ యన్.టి.రామారావు ప్రజలే దేవుళ్ళు సమాజమే దేవాలయం అని తెలుగుదేశం పార్టీ పెట్టి రెండు రూపాయల బియ్యం పథకంతో పేదల కడుపు నింపితే ఇప్పుడు టీడీపీ నాయకులు ఆటో కార్మికుల పొట్టకొట్టి ఎన్టీఆర్ విగ్రహం పెట్టడం పలు విమర్శలకు తావిస్తోంది. వివరాల్లోకి వెళితే పట్టణ ఎమ్మార్వో ఆఫీస్ ఎదురుగా ఉన్న ఆటోస్టాండ్‌లో ఆటోలు ఉంచి ఆటో కార్మికుల జీవనోపాధి పొందుతున్నారు.మంగళవారం ఉదయం అకస్మాత్తుగా టీడీపీ నాయకులు జేసీబి తీసుకువచ్చి అక్కడ ఎన్టీఆర్ విగ్రహాన్ని ఉంచేందుకు పని ప్రారంభించడంతో ఆటో డ్రైవర్లు ఇది అన్యాయం అని నినాదాలు చేశారు.అలాగే 20 ఏళ్లుగా ఇక్కడ ఆటో స్టాండ్‌తో ఉపాధి పొందుతున్నామని మా పొట్ట కొట్టవద్దని ఆవేదన వ్యక్తం చేశారు.కూటమి సర్కార్ నిర్ణయాన్ని అక్కడ స్థానికులు తప్పుపడుతున్నారు.

## పాఠశాలకు విద్యాపరికరాల పంపిణీ



గరివిడి, మార్చి 24, ప్రభాతవార్త: మం డలంలోని కోనూరు ప్రాథమిక పాఠశాలకు విద్యా పరికరాలను, విద్యార్థులకు పెన్నులు,పెన్సిల్స్ ఇతర సామగ్రిని పూర్వ ఎస్ డి ఎస్ స్వయం ప్రతిపత్తి కళాశాల ప్రిన్సిపాల్ గొట్టిముక్కల అప్పల నరసింహా రాజు పంపిణీ చేశారు. గ్రామానికి చెందిన గణపతి రాజు వెంకట సుందర నరసాయమ్మ జయంతిని పురస్కరించుకుని ఆయన విద్యార్థులకు పెన్నులు, పెన్సిల్స్, ప్లాంక్స్‌తో పాటు పాఠశాలకు ప్రింటింగ్ మిషన్, నేమ్ బోర్డ్ ఇతర విద్యాపరికరాలు అందించి విద్యార్థుల్లో ఉత్సాహంపాఠశాల యాజమాన్యంలో ఆనందాన్ని నింపారు. కార్యక్రమంలో రామకృష్ణ రాజు, కోనూరు సర్పంచ్ బూడి శ్రీరాములు నాయుడు, ఎస్ ఎం సి చైర్మన్ పి.ఆశోక్,హెచ్ ఎం.రవి వర్మ, సీతారామ రాజు తదితరులు పాల్గొన్నారు.

విజయనగరం
పార్వతీపురం మన్యం
వార్త 25

## పాచిపెంట మండల సర్వసభ్య సమావేశం



పాచిపెంట, మార్చి 24, ప్రభాతవార్త : స్థానిక మండల పరిషత్ సమావేశ భవనంలో మంగళవారం నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో పాచిపెంట మండల వ్యవసాయ అధికారి స్వర్గీయ కొల్లి తిరుపతిరావు మృతిపై అధికారులు, ప్రజాప్రతినిధులు ఆయన జ్ఞాపకాలు,రైతులకు అందించిన సూచనలు మెమరు వేసుకుంటూ సంతాపం వ్యక్తం చేశారు. సమావేశం ఎంపీపీ బి. ప్రమీల అధ్యక్షతన జరిగింది. మండల రెవెన్యూ తహసిల్దార్ రవి మాట్లాడుతూ సోమ, గురువారాలు పిజిఆర్ ఎస్ (గ్రీవెన్స్ డే) ఏర్పాటు చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారన్నారు. మండలంలో రైతులు భూ సమస్యలపై జిల్లా కేంద్రానికి వెళ్లకుండా పిజిఆర్ఎస్‌లో మీ సమస్యలు తెలియజేయవచ్చని తహసిల్దార్ అన్నారు. మీరిచ్చిన అర్జీలపై పరిష్కరిస్తామని ఆయన అన్నారు. పలువురు గిరిజన ప్రజా ప్రతినిధులు తహసిల్దారు గిరిజన ప్రాంతంలో గల భూ సమస్యలు పరిష్కరించాలని కోరారు. రీ సర్వే కావడం వలన ప్రస్తుతం కొంత జాప్యం వస్తుందని అనంతరం సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అదేవిధంగా జాతీయ ఉపాధి హామీ పథకం ఇంజనీరింగ్ అసిస్టెంట్ ఏ గోపాలకృష్ణ, మాట్లాడుతుండగా క్యారంగి మోదుగ మరియు పలువురు గిరిజన సర్పంచ్లు ఆయనను నిలదీశారు. సమావేశంలో ఎంపీడీవో బివిజె పాత్రో, మండల వైస్ ఎంపీపీ 1 ఎం. నారాయణ, వైస్ ఎంపీపీ 2 కొరిపిల్లి రవీంద్ర, పాచిపెంట ఎంపీటీసీలుదండి ఏడుకొండలు, పల్లాడ ఉమామహేశ్వరరావు పలు అధికారులు సర్పంచులు ఎంపీటీసీలు పాల్గొన్నారు.

## 3 డీ ప్రింటింగ్‌తో విప్లవాత్మక మార్పులు



నెల్లిమర్ల, మార్చి 24, ప్రభాతవార్త : 3డి ప్రింటింగ్ (యాడిటివ్ మ్యానుఫ్యాక్చరింగ్) వైద్య రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చిందని బిట్ మెస్ర ప్రొఫెసర్ కౌశిక్ కుమార్ అన్నారు. సెంచూరియన్ విశ్వవిద్యాలయంలో మెకానికల్ ఇంజనీరింగ్ విభాగంలో జరిగిన రెండురోజుల కార్యశాల మంగళవారంతో ముగిసింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 3డి ప్రింటింగ్ ఏరోస్పేస్ మరియు ఆటో మోటివ్స్ వంటి సాంప్రదాయ ఉత్పాదక పరిశ్రమలలోనే కాకుండా, కళ, వాస్తుశిల్పం, విద్య, వినోదం, ఆరోగ్య సంరక్షణ, శాస్త్రీయ పరిశోధన వంటి సాంప్రదాయేతర రంగాలలో కూడా విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చిందన్నారు. అనంతరం ఆయనను రిజిస్ట్రార్ డాక్టర్ పల్లవి శాలువాతో సత్కరించారు. డీన్ ప్రొఫెసర్ శ్రీనివాసరావు, ప్రొఫెసర్ పీఎస్‌వి రమణారావు, పలువురు అధ్యాపకులు పాల్గొన్నారు.

## నేడు వంతెనలు ప్రారంభోత్సవం



వేపాడ, మార్చి 24, ప్రభాతవార్త : కృష్ణారాయుడుపేట, బల్లంకి గ్రామాల వద్ద రైవాడ ఓపెన్ కాలువపై నిర్మించిన వంతెనలను నేడు ఉదయం (25న) శృంగవరపుకోట ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి చేతుల మీదుగా ప్రారంభోత్సవం జరుగుతుందని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గొంప వెంకటరావు మంగళవారం సాయంత్రం విలేకరులకు తెలిపారు. గత కొంతకాలము నుండి వంతెనల మీదుగా రాకపోకలు జరగక ఈ ప్రాంత ప్రజలు అసౌకర్యానికి గురైనప్పటికీ, ఈ వంతెనలు ప్రారంభోత్సవంతో ఆ సమస్యలు తీరనున్నాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమానికి మండలంలోని తెలుగుదేశం, జనసేన, బిజెపి కూటమి నాయకులు ,కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన కోరారు.

## గృహ అవసరాలకు గ్యాస్ కొరత లేదు : తహసీల్దార్



తెర్లాం, మార్చి 24, ప్రభాత వార్త: గృహ అవసరాలకు సంబంధించి గ్యాస్ ఎలాంటి కొరత లేదని సోషల్ మీడి యాలో వచ్చిన కథనాలను నమ్మవద్దని తాహసిల్దార్ జి హేమంత్ కుమార్ సూచించారు. మంగళవారం స్థానిక శ్రీలక్ష్మి ఇండేన్ గ్రామీణ వికాస్ గ్యాస్ ఏజెన్సీ ఆకస్మిక తనిఖీ నిర్వహించారు .ఈ సందర్భంగా ప్రస్తుతం 33 గ్యాస్ సిలిండర్లు లభ్యమయ్యే సూచన లేనట్టు 342 సిలిండర్ల కొరకు ఇండెంట్ పెట్టినట్టు గ్యాస్ ఏజెన్సీ వారు తన దృష్టికి తీసుకు వచ్చినట్టు తెలిపారు .అలాగే ప్రస్తుతం 395 బుకింగ్స్ పెండింగ్లో ఉన్నట్టు గుర్తించారు .అత్యధికంగా 19 రోజులుగా గ్యాస్ బుకింగ్ లో ఉండగా అందులో 6 బుకింగ్‌లో 45 రోజులు పూర్తికాకుండా బుక్ చేసినని ఆయన వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయా లబ్ధిదారులతో అతను మాట్లాడగా వారు 45 రోజులు పూర్తికాగానే బుకింగ్ చేసుకుందామని కానీ సింగిల్ సిలిండర్ల వలన ప్రస్తుతం ఖాళీ సిలిండర్ లేనందున గ్యాస్ డెలివరీ తీసుకోలేదని వారు తెలిపినట్టు ఆయన వెల్లడించారు. అందులో భాగంగా ఇండెంట్ పెట్టిన 342 సిలిండర్లు 25 తేదీ మధ్యాహ్నం గోడౌనకు వచ్చే అవకాశం ఉన్నట్టు గ్యాస్ ఏజెన్సీ ప్రతినిధి తన దృష్టికి తీసుకు వచ్చినట్టు ఆయన తెలిపారు. అందుకోసం గ్యాస్ కోసం లబ్ధిదారులు ఆందోళన చెందనవసరం లేదని బుకింగ్ చేసిన నిర్ణీత గడువులోనే అందుబాటులో ఉంటుందని ఆయన సూచించారు. ఆయనతోపాటు గ్యాస్ ఏజెన్సీ యజమాని నర్సు పల్లి ప్రసాద్, గ్యాస్ సిబ్బంది, తదితరులు ఉన్నారు.

## రాష్ట్ర అధ్యక్షుడిగా ఇల్లూరు ఎన్నికపై హర్షం

గరివిడి, మార్చి 24, ప్రభాతవార్త : ఆర్య వైశ్య మహా సభ రాష్ట్ర అధ్యక్షుడుగా ఇల్లూరి లక్ష్మయ్య ఎన్నికవడం పట్ల ఆర్యవైశ్య మహా సభ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు, విజయనగరం జిల్లా ఆర్యవైశ్య సంఘ ఉపాధ్యక్షులు వివిఎస్ఎస్ఎన్ గుప్తా హర్షం వ్యక్తం చేసి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే జిల్లా ఆర్యవైశ్య సంఘ అధ్యక్షుడు బండారు చంద్రశేఖర్ ఏకగ్రీవంగా ఎన్నికవడం పట్ల గుప్తా అభినందనలతో శుభాకాంక్షలు తెలిపారు. కాగా ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు ఇల్లూరు లక్ష్మయ్య,,జిల్లా ఆర్యవైశ్య సంఘ అధ్యక్షుడు బండారు చంద్రశేఖర్ ఎన్నిక పట్ల గరివిడి ఆర్య వైశ్య సంఘ నాయకులు హర్షం వ్యక్తం చేశారు.


కెనరా బ్యాంక్ Canara Bank

ప్రాంతీయ కార్యాలయం : విజయనగరం
రికవరీ సెక్షన్, పాత బాలాజీ జంక్షన్,
రింగ్ రోడ్డు, విజయనగరం-535002.

**ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారులకు డిమాండ్ నోటీసు**

టు:
**శ్రీమతి చెన్న రూపావాణి, భర్త : చెన్న సురేష్ కుమార్,** డి నెం.16-4-2A, దేవర వీధి, విజయనగరం, ఆంధ్రప్రదేశ్-535001.
డియర్ సర్ / మేడమ్,
విషయం: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 లోని సెక్షన్ 13(2) ప్రకారం డిమాండ్ నోటీసు.
మా కెనరా బ్యాంక్, పూల్‌భాగ్ (8480), విజయనగరం బ్రాంచ్ నుండి శ్రీమతి చెన్న రూపావాణి వారు పొందిన లోన్/ఋణ సౌకర్యాల వివరములు:

| లోన్ స్వభావం & లోన్ అకౌంట్ నెం. | లోన్ మొత్తం మరియు లోన్ తేదీ | తేదీ నాటికి బకాయి మొత్తం వడ్డీతో | వడ్డీ రేటు |
|---|---|---|---|
| HOUSING LOAN A/c No.160000537104 | రూ.3,65,000/- తేది. 04.02.2022 | రూ. 4,40,108.86/- | ప్రస్తుతం 8.05% + 2.00% పీనల్ వడ్డీ |

మాకు తనఖా పెట్టిన వ్యక్తి/వ్యక్తులచే వ్రాసి ఇవ్వబడిన సంబంధిత డాక్యుమెంట్ల ద్వారా ఈ నోటీసును షెడ్యూలులో వివరించిన ఆస్తుల తనఖా ద్వారా పైన తెలిపిన ఋణాలు/ఋణసౌకర్యాలకు తగు విధంగా హామీ కల్పించబడినది. పేర్కొన్న నియమ నిబంధనల ప్రకారం తమ ఋణాలను చెల్లించడంలో పైన తెలిపిన మీరు విఫలమైనందున బ్యాంక్ సదరు ఋణాన్ని **తేది.13.03.2026 న నిరర్ధక ఆస్తి (ఎన్.పి.ఎ)గా వర్గీకరించింది.** అందువలన ఈ నోటీసు తేది నుండి 60 రోజులలోగా **రూ.4,40,108.86 (అక్షరాల నాలుగు లక్షల నలభై వేల నూట ఎనిమిది రూపాయల ఎనభై ఆరు పైసలు మాత్రమే)** + తదుపరి వడ్డీ, ఖర్చులు కలిపి మొత్తమును చెల్లించవలసిందిగా కోరుతూ సంబంధిత చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద మీకు ఈ నోటీసు జారీ చేయుచున్నాము. చెల్లించడంలో విఫలమైతే సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అన్ని లేదా ఏవేని హక్కును మేము వినియోగించుకుంటాము.
ఇంతే కాకుండా మా ముందస్తు సమ్మతి లేకుండా ఏ విధంగానూ షెడ్యూలులో తెలిపిన ఏ సెక్యూర్డ్ ఆస్తులతో ఏ రకంగానూ వ్యవహరించకుండా మీరు నిరోధింపబడుచున్నారు. సదరు చట్టం మరియు/ లేదా అమలులో ఉన్న చట్టం క్రింద లభించే ఏవేని ఇతర హక్కుకు ఎటువంటి ప్రతికూల అభిప్రాయం లేకుండా ఈ నోటీసు ఇవ్వబడింది.
SARFAESI చట్టం నందలి సెక్షన్ 13, సబ్ సెక్షన్ (8) ప్రకారము మీరు తనఖా ఆస్తులను విడిపించుకోవటానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించుకోగలరని సూచించడమైనది. మా బ్రాంచ్ రికార్డులో అందుబాటులో ఉన్న మీ చిరునామాకు తిరుగు రశీదుతో కూడిన రిజిస్టర్డ్ పోస్టు ద్వారా డిమాండ్ నోటీసు పంపించడం జరిగింది.
**తనఖా / తాకట్టు వుంచిన ఆస్తి యొక్క నిర్దిష్ట వివరాలు దిగువున పేర్కొనబడినవి**
షెడ్యూల్-ఎ : విజయనగరం జిల్లా రిజిస్ట్రేషన్, విజయనగరం సబ్ రిజిస్ట్రేషన్ పరిధిలో విజయనగరం అర్బన్, సర్వే నెం.229, 22-B, మొత్తం ఎ.18.53 సెంట్ల భూమి, జగనన్న నగర్ విజయనగరం అర్బన్ నగర్, విజయనగరం బిట్-II-సోనియా నగర్.
షెడ్యూల్-బి : విజయనగరం, సోనియా నగర్, విజయనగరం అర్బన్ బిట్-II, PMAY(U)-వైఎస్ఆర్ జగనన్న నగర్ యొక్క సర్వే నెం.229, 22-B నందు మొత్తం బ్లాక్ ఏరియా 441.62 చ॥గ॥లులోని అవిభాజ్యమైన వాటాతో ఉన్న భూమి 22 చ॥గ॥లు లేదా 18.39 చ॥మీ॥లుతో బిల్డింగ్ ఏరియా/నిర్మించబడిన 3974.58 చ॥అ॥లు లేదా 365.25 చ॥మీ॥లులోని విస్తీర్ణం 430 చ॥అ॥లుతో (కామన్ ఏరియాలలోని ప్రతిపాదిత వాటాతో కలిపి) మూడవ అంతస్తులోని డి నెం. 13-10-1 లేన్, ఫ్లాట్ నెం.T2, బ్లాక్ నెం.C9 లోని ఒక ఫ్లాట్. **బ్లాక్ హద్దులు (C9 బ్లాక్)** : **ఉత్తరం** : సెట్‌బ్యాక్ & 20 మీ॥ల వెడల్పు రోడ్డు, **దక్షిణం** : సెట్‌బ్యాక్ & బ్లాక్ నెం.C5, **తూర్పు** : సెట్‌బ్యాక్ & బ్లాక్ నెం.C10, **పడమర** : సెట్‌బ్యాక్ & 9 మీ॥ల వెడల్పు రోడు. **మూడవ అంతస్తులోని ఫ్లాట్ నెం.T2 యొక్క హద్దులు : ఉత్తరం** : ఫ్లాట్ నెం.T1, **దక్షిణం** : ఓపెన్ టు స్పేస్ & ఫ్లాట్‌నెం.T3, **తూర్పు** : ఓపెన్ టు స్పై, **పడమర** : కారిడార్ & ఫ్లాట్ నెం.T7.
CERSAI ID: 400087432556, **టైటిల్ హోల్డర్ : శ్రీమతి చెన్న రూపావాణి.**

తేది: 18.03.2026, ప్రదేశం : విజయనగరం సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

